



# వార్త మిర్రర్

సోమవారం,
నవంబర్ 14, 2022

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




# నందకుమార్ హొటల్ ముందు

# అక్రమ నిర్మాణాల కూల్చివేత

**దక్కన్ కిచెన్ హొటల్ ఎదుట నిర్మాణాలను**

**ఆగమేఘాల మీద కూల్చేసిన అధికారులు**

**'ఎమ్మెల్యే'ల కేసులో భాగంగా హొటల్‌లో సిట్**

**అధికారులు సోదాలు చేసిన మర్నాడే కూల్చివేతలు!**

**గతంలోనే నోటీసులు ఇచ్చామంటున్న జీహెచ్ఎంసీ**

**రాజకీయ కక్షతోనే అంటున్న నందకుమార్ భార్య**

**ఆ ప్లాట్లు ప్రముఖ నిర్మాత, నటుడికి చెందినవి**

**లీజు ముగిసినా ఖాళీ చేయకపోవడంతో**

**కోర్టుకు..రెండున్నరేళ్లుగా వివాదం.. తాజాగా కూల్చివేత!**

హైదరాబాద్ : 'ఎమ్మెల్యేల కొనుగోలు' కేసులో నిందితుడు నందకుమార్‌కు చెందిన హొటల్ వద్ద అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. జూబ్లీహిల్స్‌లోని ఫిల్మ్‌నగర్‌లో దక్కన్ కిచెన్ పేరిట నందకుమార్ మరో భాగస్వామితో కలిసి హొటల్ నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల ఫాంహౌసలో ఎమ్మెల్యేలకు ఎర వేసిన కేసులో నిందితుడుగా ఉన్న నందకుమార్‌పై ఆధారాల కోసం.. సిట్ అధికారులు ఆధారాల కోసం దక్కన్ కిచెన్ హొటల్‌లో సోదాలు చేసిన మర్నాడే ఆ హొటల్ ముందు నిర్మాణాలను కూల్చివేయడం గమనార్హం. నందకుమార్ కుటుంబ సభ్యులు అడ్డుకునే ప్రయత్నం చేయగా.. పోలీసులు వారిని కొద్దిసేపు అదుపులోకి తీసుకొని వదిలేశారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు అందడంతో ఇప్పటికే పలుమార్లు టీఎస‌బీపాస్ నిబంధనల్లో భాగంగా నోటీసులు ఇచ్చామని అధికారులు తెలిపారు. పనులు నిలిపివేయాలని నెల క్రితం మరో నోటీసు ఇచ్చామన్నారు. అయినా రాత్రి వేళ నిర్మాణ పనులు చేస్తుండడంతో పాటు ఓ దుకాణం ప్రారంభిస్తున్నారన్న సమాచారంతోనే కూల్చివేసినట్లు చెప్పారు. గత ఏడాది.. హొటల్ ముందు భాగంలో ఉన్న అక్రమ నిర్మాణాలను సీజ్ చేశామని తెలిపారు. అయినా తిరిగి నిర్మాణాలు చేపట్టారని, అందుకే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. సాధారణంగా అత్యవసరమైతే తప్ప ఆదివారం అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టరు. కానీ, దక్కన్ కిచెన్ అక్రమ నిర్మాణాలను ఆగమేఘాల మీద కూల్చివేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. నందకుమార్ కుటుంబసభ్యులు మాత్రం

- మిగతా 2వ పేజీలో



# యాదవులను, కుర్మలను మోసం చేసిన సీఎం కేసీఆర్

**ఉప ఎన్నికల ముందు ఒక మాట... ఎన్నికలయ్యాక మరొక మాట?**

**రానున్న ఎన్నికల్లో టిఆర్ ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలి**

**మునుగోడు లో రాజగోపాల్ రెడ్డి చేపట్టనున్న ధర్నా సక్సెస్ చేయాలి**

**బీజేపీ నాయకుడు బద్దుల మురళీ కృష్ణ యాదవ్**

నల్గొండ, వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ మరొకసారి యాదవులను, కురుమ కులస్తులను మోసం చేశారని బీజేపీ నాయకుడు బద్దుల మురళీ కృష్ణ యాదవ్ మండిపడ్డారు. మునుగోడు ఎలక్షన్స్ ముందు యాదవులకు, కుర్మలకు నేరుగా గొర్ల పంపిణీ కాకుండా నగదు బదిలీ చేస్తామని చెప్పి ఇప్పుడు మునుగోడు ఎలక్షన్ లో గెలిచిన తర్వాత నగదు బదిలీ కాదు గొర్ల పంపిణీ చేస్తానని చెప్పడం చూస్తుంటే ఓడ ఎక్కినాక ఓడ మల్లయ్య... ఓడ దిగినాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉందని విమర్శించారు. మునుగోడు ఎలక్షన్స్ లో మరోసారి గొల్ల కురుమలను మోసం చేశారన్నారు ... కేసీఆర్ ని నిజాయితీ ఏంటో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గొల్ల కురుమలకు అర్థమైందన్నారు .. మునుగోడు లో గొల్ల కురుమలు కట్టిన డిడిలకు 4730 మంది సభ్యులకు ఒక లక్ష,58,000 నగదు వేసి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా, ఇప్పుడు గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అని బద్దుల మురళీ కృష్ణ యాదవ్ ప్రశ్నించారు.. గొర్ల పంపిణీ చేస్తే లబ్ధి చేరలేదని కమిషన్లు ఎక్కువగా పోయాయని చెప్పి మాట్లాడిన సీఎం కేసీఆర్ మళ్ళీ గొల్ల కురుమలకు గొర్రెలు ఎలా పంపిణీ చేస్తారని నిలదీశారు .. మునుగోడులో 20,000 మంది లబ్ధిదారులు మాకు లబ్ధి చేకూరాతుందని ఉద్దేశంతో తెరాస కు ఓటు వేస్తే, గెలిచిన తర్వాత ఇప్పుడు వారినీ మోసం చేయడం దారుణమని మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగానే సీఎం కేసిఆర్ గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలని బీజేపీ నాయకుడు బద్దుల మురళీ కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. గొల్ల కురుమలకు గొర్రెలు కాకుండా నగదు నే బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ మునుగోడు పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేపట్టనున్న ధర్నాను నిజయోకవర్గ వ్యాప్తంగా ఉన్న గొల్ల, కుర్మ లు విజయవంతం చేయాలని ఆయన కోరారు



# ఆశాలకు నిరాశే..!

**ఆరోగ్య భద్రత ఏదీ?.. ప్రజలకు వైద్య సేవలందిస్తారు**

వారికి మాత్రం వైద్యం కరువు!.. అనారోగ్యంతో మరణిస్తున్న కార్యకర్తలు

ఏడాదిన్నరలో 27 మంది కన్నుమూత.. కొవిడ్ సమయంలో 14 మంది మృతి

**రాష్ట్రవ్యాప్తంగా 27045 మంది ఆశాలు**

# విశ్వవిజేత ఇంగ్లండ్




**టీ20 ప్రపంచకప్.. ఫైనల్లో పాక్‌పై గెలుపు**

అదరగొట్టిన స్టోక్స్, కర్రాన్

ఫైనల్లో పాక్‌పై విజయం.. గెలిపించిన స్టోక్స్, కర్రాన్

టీ20 ప్రపంచకప్ విజేతగా బట్లర్ సేన

# రికార్డుస్థాయిలో యాదాద్రి ఆదాయం



**పోటెత్తిన భక్తులు**

యాదాద్రి, వార్త మిర్రర్ : యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం కావడం తో రికార్డు స్థాయిలో యాదాద్రి ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. యాదాద్రి కి భక్తులు పోటెత్తడంతో హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది. ఆలయం వివిధ కౌంటర్ల ద్వారా 1,09,82,445 /ఆదాయం లభించింది. యాదాద్రి ఆలయ చరిత్రలో మొట్టమొదటిసారి ఇంత పెద్ద మొత్తం ఆదాయం భక్తులకు ద్వారా లభించిందని ఆలయ వర్గాలు తెలిపారు.

# పింక్ బుల్డోజర్!

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ కక్షతోనే నిర్మాణాలు కూల్చివేశారని ఆరోపించారు. గతంలో జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చామని, ఉన్నపళంగా కూల్చివేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన నోటీసులకు సమాధానంగా లీజు ఒప్పందం వివరాలు ఇచ్చారని, అనుమతి పత్రాలు సమర్పించకపోవడంతోనే కూల్చివేశామని జీహెచ్ఎంసీ వర్గాలు చెబుతున్నాయి.

### స్థలం ఆ కుటుంబానిది..

ఆ హోటల్ స్థలం ప్రముఖ సినీ నిర్మాత సురేశ్, ఆయన సోదరుడు, ప్రముఖ నటుడు వెంకటేశ్‌కు చెందిందని.. వారితో హోటల్ నిర్వాహకులు గతంలో లీజు ఒప్పందం కుదుర్చుకున్నారని.. గడువు ముగిసినా ఖాళీ చేయకపోగా, అదనపు నిర్మాణాలు చేపట్టడంతో వారు రెండున్నరేళ్ల క్రితం కోర్టును ఆశ్రయించారని తెలిసింది. అక్కడ ఎలాంటి నిర్మాణాలూ చేపట్టవద్దని.. యథాతథస్థితిని కొనసాగించాలని కోర్టు స్టే ఇచ్చినట్లు తెలిసింది. అయినా హోటల్ ముందు భాగంలో నిర్మాణాలు చేపడుతుండడంతో యజమానులు జీహెచ్ఎంసీకి గతంలోనే ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో, నిరుడు అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ సీజ్ చేసింది. కొన్ని నెలల క్రితం తిరిగి నిర్మాణాలు మొదలుపెట్టడంతో.. స్థలయజమానులు మరోసారి కోర్టుకు వెళ్లగా, అక్రమ నిర్మాణాల కూల్చివేతకు కోర్టు ఆదేశించినట్లు సమాచారం. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు.. ఆ నిర్మాణాలకు సంబంధించి అనుమతి పత్రాలుంటే సమర్పించాలని నాలుగు నెలల క్రితమే నోటీసులు జారీ చేశారు. అనుమతి పత్రాలు సమర్పించకపోవడంతో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని నెలరోజుల క్రితం మరోసారి నోటీసులిచ్చారు. గతంలోనూ ఆక్రమణల కూల్చివేతకు వెళ్లగా కొందరు అడ్డుకున్నట్లు తెలిసింది. దీంతో ఆదివారం పోలీసు బందోబస్తుతో వెళ్లి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు.

# ప్రైవేట్ వాహనంలో ఈవీఎంలు

**హిమాచల్‌ప్రదేశ్‌లోని రాంపూర్‌లో ఘటన**

**ట్యాంపరింగ్‌కు యత్నించారని కాంగ్రెస్ ఆరోపణ.. పోలింగ్ సిబ్బంది సస్పెన్షన్**

రాంపూర్, నవంబర్ 13: హిమాచల్‌ప్రదేశ్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఈవీఎంలను ఓ ప్రైవేటు వాహనంలో తరలించడం కలకలం రేపింది. సిమ్లా జిల్లాలోని రాంపూర్ నియోజకవర్గంలో శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకొన్నది. దీనిపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. బీజేపీ ఆదేశాలనుసారం ఎన్నికల సిబ్బంది ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే ఉద్దేశంతో ప్రైవేటు వాహనంలో తీసుకెళ్లారని ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారులు దుత్తానగర్ పోలింగ్ కేంద్రం సిబ్బందిని సస్పెండ్ చేశారు. ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించారు. స్ట్రాంగ్‌రూమ్ బయట కాంగ్రెస్, బీజేపీ నేతల సమక్షంలో ఈవీఎంలను పరిశీలించిన ఈసీ అధికారులు.. యంత్రాల సీలింగ్ సరిగానే ఉన్నదని, ట్యాంపరింగ్ జరుగలేదని పేర్కొన్నారు. ఈవీఎంలను త్వరగా చేర్చాలనే ఉద్దేశంతో సిబ్బంది ప్రైవేటు వాహనంలో తరలించే ప్రయత్నం చేశారని తెలిపారు. శనివారం హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తయిన విషయం తెలిసిందే. అటు.. హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలపై ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ, సర్వే ఫలితాల ప్రకటనను కేంద్ర ఎన్నికల సంఘం డిసెంబర్ 5 వరకు నిషేధించింది. ఆదివారం ఉదయానికి అందుబాటులో ఉన్న ప్రాథమిక డాటా ప్రకారం హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల్లో 74.05 శాతం పోలింగ్ నమోదైంది. 2017లో పోలింగ్ శాతం 75.6గా రికార్డు అయ్యింది.

# ఆశాలకు నిరాశే..!

హైదరాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమించే ఆశా కార్యకర్తల ఆరోగ్యానికి భద్రత లేకుండా పోతోంది. అందరికీ వైద్యసేవలు అందేలా చూస్తున్న వారు మాత్రం వైద్యానికి దూరం అవుతున్నారు. ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 27 మంది ఆశాలు మృతి చెందారు. కొవిడ్‌తోనే 14 మంది ప్రాణాలు కోల్పోయారు. విధి నిర్వహణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు ఆశాలు మరణించారు. ఇలా చనిపోయినవారికి సర్కారు నుంచి ఎటువంటి సాయం అందడం లేదు. కనీసం దహన సంస్కారాలకూ డబ్బులివ్వడం లేదు. సంఘాల నేతలు చందాలు సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు ఇస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 27045 మంది ఆశాలు పనిచేస్తున్నారు. ఇందులో 50 శాతం మంది ఏదో ఒక దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారు. తీవ్ర పని ఒత్తిడితో ఆశాల ఆరోగ్యాలు మరింత క్షీణిస్తున్నాయి. అన్నింటికీ మించి తమకు వచ్చిన జబ్బులకు చికిత్స చేయించుకునే సమయం వారికి దొరకడం లేదు. ఇది వారిని, వారి కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కొవిడ్ సమయంలో విధి నిర్వహణలో చనిపోయిన వారిలో అందరికీ బీమా డబ్బులు రాలేదని ఆశాలు చెబుతున్నారు. కొద్ది నెలల కిందట నల్లగొండ, నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు ఆశాలు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. అలాగే ఆశాలందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు కూడా లేవు. ప్రతి 1000 మందికి ఒక ఆశా కార్యకర్త ఉండాలనే ప్రాతిపదికన వారిని నియమించారు. 2007లో నియామక ప్రక్రియ మొదలైంది. 2013 తర్వాత పూర్తిగా నిలిచిపోయింది. ఉదాహరణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 10.69 లక్షల జనాభా ఉంది. అక్కడ 1487 మంది ఆశా కార్యకర్తలున్నారు. ఇక హైదరాబాద్ జిల్లాలో 40 లక్షల జనాభా ఉండగా.. కేవలం 1150 మంది ఆశాలే పనిచేస్తున్నారు.

### ఎప్పుడూ పనే..

ఆశాలకు వైద్య శాఖ ఊపిరి సలపనంతగా టార్గెట్లు ఇచ్చింది. గర్భిణులకు వైద్య పరీక్షలు చేయించడం, వారిని ప్రభుత్వ ఆస్పత్రులకు తీసుకెళ్లడం, కాన్పు సమయంలో వారితో పాటు ఆస్పత్రిలోనే ఉండడం వంటి పనులు చేయాలి. అలాగే క్షయ, కుష్టు రోగులను గుర్తించి.. క్రమం తప్పకుండా మందులు వాడించాలి. కొవిడ్, పిల్లల టీకాల కార్యక్రమంలో పాల్గొనాలి. వీటితోపాటు విలేజ్ హెల్త్ రిజిస్టర్ (వీహెచ్ఆర్)ను నిర్వహించాలి. అందులో తన పరిధిలో ఉండే జనాభా వివరాలను నమోదు చేయాలి. వీహెచ్ఆర్‌లోని ఆశా డిసీజ్ ప్రొఫైల్ (ఏడీపీ)లో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్థులను గుర్తించి వారి పేర్లను నమోదు చేయాలి. తర్వాత వారి వివరాలు ఎన్‌సీడీ పరిధిలోకి వెళ్తాయి. వారికి మళ్లీ పరీక్షలు నిర్వహించి ఎన్‌సీడీ కిట్లు అందజేయాలి. వీటికితోడు కేసీఆర్ కిట్, పౌష్టికాహార కిట్ లాంటి పథకాల లబ్ధిదారులను గుర్తించాలి. వీటికితోడు తాజాగా 60 ఏళ్లు పైబడిన వారి సంరక్షణ గురించి ఎప్పటికప్పుడు ఆరా తీసి, వారికి కౌన్సెలింగ్ ఇవ్వాల్సిన బాధ్యతలూ అప్పగించారు. ఇక ఆశాలు ఎక్కడికి వెళ్లినా బస్సులు, ఆటోలపై ఆధారపడాల్సిందే. దీంతో చాలా సమయం వృథా అవుతోందని ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఓ ఆశా కార్యకర్త తెలిపారు. ఆశాలకు బస్ పాస్ సౌకర్యం కల్పించాలని నాటి కమిషనర్ వాకాటి కరుణకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఆమె.. ఆశాల వివరాలను తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆమె బదిలీ కావడంతో బస్ పాసుల అంశం మూలనపడింది.

### ఆరోగ్యానికి భద్రత లేదు..

ఆశాలకు ఆరోగ్య భద్రత లేదు, బీమా కూడా లేదు. ప్రస్తుతం కేంద్రం వీరికి రూ.2 లక్షల బీమా సౌకర్యం కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి బీమా లేదు. అలాగే హెల్త్‌కార్డుల్లేవు. ఆరోగ్యశ్రీ కానీ, తెల్ల రేషన్ కార్డు కానీ లేని వారు ఉన్నారు. అలాంటి వారికి ఏవైనా జబ్బులు వచ్చి, శస్త్రచికిత్సలు చేయించుకోవాలంటే ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇక వి?ధి నిర్వహణలో మరణిస్తే ఆ కుటుంబాలను ఆదుకునే పరిస్థితి లేదు. ప్రమాద బీమా కల్పించాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని ఆశాలు డిమాండ్ చేస్తున్నారు.

# జగనన్న లే అవుట్లలో.. భారీ స్కాం

(మొదటి పేజీ తరువాయి)

నిలదీయాలని ప్రజలను కోరారు. కేంద్రం అందించే నిధులతో నవరత్నాలు-జగనన్న ఇళ్లు పేరుతో దోపిడీ చేస్తున్న వైనాన్ని రాష్ట్రవ్యాప్తంగా పరిశీలించి నివేదిక తయారు చేసి స్వయంగా ప్రధాని మోదీకి అందిస్తానని చెప్పారు. అభివృద్ధి, రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్ర స్థితిగతుల గురించి ఆయనతో మాట్లాడానని.. వైసీపీ నాయకుల మాదిరిగా చాడీలు చెప్పే అలవాటు తమకు లేదని స్పష్టం చేశారు. మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు విశాఖ వైసీపీ నాయకులపైనా పవన్ మండిపడ్డారు. బీసీల ప్రభుత్వం అని చెబుతున్న వారు తెలంగాణలో 18 బీసీ కులాలను రిజర్వేషన్ల నుంచి తప్పిస్తే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 'అవినీతిపై రాజీలేని పోరాటం చేద్దాం. అవినీతిరహిత ప్రభుత్వాన్ని తీసుకొద్దాం. ఉత్తరాంధ్ర జనసైనికులూ.. ధైర్యంగా పోరాడండి. కేసులు పెడితే మీతోపాటు నేనూ వస్తా. అవినీతి కోటలను బద్దలు కొడదాం' అని పిలుపిచ్చారు. ఇంకా ఏమన్నారంటే..

### కక్ష సాధింపులే..

రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు తప్ప అభివృద్ధే లేదు. వైసీపీ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోంది. 2024లో ఈ ప్రభుత్వం కూలిపోవాలి. జనసేన రావాలి. దోపిడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం.. జనసేనకు ఒక్క అవకాశమివ్వండి. అవినీతిపరుల తాటతీస్తా.

### బెదిరింపులకు భయపడం

అక్రమాలు, అణచివేతలు, కక్ష సాధింపులే వైసీపీ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది. వారి బెదిరింపులకు భయపడేది లేదు. అన్యాయాన్ని ప్రశ్నించకపోతే మరింత అణచివేతకు గురవుతాం. అవినీతి.. అక్రమాలను ప్రశ్నించే హక్కులేనపుడు ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది? జనసేనపై ఎన్ని అణచివేతలకు పాల్పడ్డా ప్రశ్నిస్తూనే ఉంటాం. ప్రభుత్వ అక్రమాలను ప్రజల ముందుంచుతాం.

### రోడ్లు అధ్వానం..

ఉత్తరాంధ్రలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. బొత్స తన జేబులోంచి ఏమైనా నిధులు ఇస్తున్నారా? రోడ్లు వేయరు, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయరు. ప్రజలు పన్నుల ద్వారా చెల్లిస్తున్న డబ్బుతో అభివృద్ధి చేపట్టాలి. కానీ జనం చెమట, రక్తం ధారపోసి పన్నులు చెల్లిస్తుంటే దోపిడీకి పాల్పడతారా?

### మత్స్యకారులకు స్థానికంగా జెట్టీలు

ఉత్తరాంధ్ర ప్రజల సమస్యలు నాకు తెలుసు. నాకు చదువు నేర్పింది ఉత్తరాంధ్రే. 1992 నుంచి పరిస్థితులను చూస్తున్నాను. ఇక్కడి మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాను. నాకొక్క అవకాశం ఇస్తే మత్స్యకారులు గుజరాత్ వంటి రాష్ట్రాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి పొందేలా చూస్తాం. అనువైన చోట్ల మత్స్యకారులకు జెట్టీలు ఏర్పాటు చేస్తాం. హుద్‌హుద్ తుఫాను సమయంలో ఉత్తరాంధ్రకు వచ్చినపుడు ప్రజల ఇబ్బందులు గ్రహించాను. వారికి 25 కిలోల బియ్యం కాదు.. భవిష్యత్ అందించాలని మదిలో ఆలోచన కలిగింది. తాత్కాలిక ప్రయోజనం కంటే శాశ్వత మేలు ముఖ్యం. బటన్ నొక్కి అందించే తాత్కాలిక ప్రయోజనం కంటే ఉపాధి, ఉద్యోగ అవకాశాల ద్వారా భరోసా ఇవ్వడం కీలకం. రూ.5 వేలు ఇచ్చి రూ.కోట్లను వైసీపీ నేతలు దోచుకుంటున్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో కూరుకుపోయేటట్లు చేసి పిల్లల భవిష్యత్‌ను కాలరాయొద్దు. మీ భవిష్యత్ కోసం నన్ను నమ్మండి.. ఒక్క అవకాశమివ్వండి. ప్రభుత్వ అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పెద్దలకు వివరించాలి.

### ఏ పథకాన్నీ ఆపేది లేదు..

మేం అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమల్లో ఉన్న ఏ సంక్షేమ పథకాన్నీ ఆపేది లేదు. రైతుల కన్నీళ్లు తుడిచి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తాం. మత్స్యకారులు ఉపాధి కోసం గుజరాత్ వెళ్లకుండా ఆయా సముద్ర తీరాల్లో అందుబాటులో జెట్టీలు ఏర్పాటు చేస్తాం.

### ఉచితంగా ఇసుక..

జనసేన అధికారంలోకి వస్తే పూర్వం మాదిరిగా ఇసుక ఉచితంగా అందిస్తాం. పారదర్శకమైన.. అవినీతి లేని ప్రభుత్వాన్ని అందిస్తాం. ప్రస్తుతం అవినీతికి పాల్పడుతున్న వారిని జైలు ఊచలు లెక్కించేలా చేస్తాం. రైతుల కన్నీళ్లు తుడిచి అండగా ఉంటాం. ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనుల గురించి యువత ఇంటి వద్ద పెద్దలకు అవగాహన కల్పించాలి. జనసేన ప్రభు త్వం వస్తే పిల్లలకు బంగారు భవిష్యత్ కల్పిస్తాం. ఉపాధి అవకాశాలు, పరిశ్రమలను స్థాపించి అండగా ఉంటాం. అవినీతి, దోపిడీ, కక్షలు లేని పరిపాలన అందిస్తాం. యువత పోరాట పటిమను, చైతన్యాన్ని అలవరచుకోవాలి.

### విశాఖ రాజధాని అయితేనే అభివృద్ధా?

విశాఖ రాజధాని పేరుతో ఉత్తరాంధ్ర ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తోంది. దానిని పరిపాలనా రాజధానిగా చేస్తేనే అభివృద్ధి చెందుతుందని చెప్పడం విడ్డూరంగా ఉంది. రోడ్లు, పరిశ్రమల స్థాపనకు కృషి చేయకుండా రాజధానిగా విశాఖను చేస్తే అభివృద్ధి చేసినట్లేనా? వైసీపీ మోసపూరిత విధానాలను ప్రజలు గుర్తించాలి. మేం అధికారంలోకి వస్తే పరిశ్రమలను రప్పించి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం. ఒక్క అవకాశం ఇచ్చి జనసేనను గెలిపిస్తే మార్పు ఏమిటో చూపిస్తాం. నాకు పదవీకాంక్ష లేదు. అవినీతి రహిత ప్రభుత్వం ఏర్పాటుకే రాజకీయాల్లోకి వచ్చాను.

### అడుగడుగునా జన నీరాజనం

పవన్ పర్యటనకు జనం భారీగా తరలివచ్చారు. జిల్లాలో ఆయన అడుగు పెట్టిన రాజాపులోవ నుంచి గుంకలాం లేఅవుట్ వరకు గ్రామ గ్రామాన ప్రజలు రోడ్డుపైకి వచ్చి నీరాజనం పలికారు. దీంతో ఉదయం 10.30కి జరగాల్సిన కార్యక్రమం మధ్యాహ్నం 1.20కి ప్రారంభమైంది. 2 గంటలకు ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అంతకుముందు ఆనందపురం కూడలి వద్ద భారీ గజమాలతో పవన్‌ను సత్కరించారు. సింహాచలం భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలంటూ ఈ సందర్భంగా ప్రజలు ప్లకార్డులు ప్రదర్శించారు. పవన్ వెంట జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు.

### గుంకలాం.. ఒక్క ఇల్లూ పూర్తికాలేదు

రాష్ట్రంలోనే గుంకలాం లేఅవుట్ పెద్దది. ఇక్కడ 42 ఇళ్లు పూర్తి చేసినట్లు గృహ నిర్మాణ శాఖ చెబుతున్నా.. ఇంతవరకు ఒక్కటి కూడా పూర్తి కాలేదు. ఇక్కడ 397 ఎకరాల్లో 12,301 ప్లాట్లు వేశారు. 10,800 మందికి ఇళ్లు మంజూరు చేశారు. నిర్మాణాలు మాత్రం మందకొడిగా సాగుతున్నాయి. వేల ఇళ్లకు పునాదులైనా పడలేదు. 291 ఎకరాల భూమి రైతుల నుంచి సేకరించారు. భూ సేకరణలో అవినీతి జరిగిందని విమర్శలున్నాయి. బాధితులను కలిసి ఈ విషయాన్ని బయటపెట్టేందుకు పవన్ వచ్చారు. అయితే పర్యటన ఆలస్యం కావడంతో బాధితులతో ముఖాముఖి జరగలేదు. అడిగేవాడు లేకపోతే దోపిడీ మరింత పెరుగుతుంది. వైసీపీ దోపిడీపై ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తా. వైసీపీ పెద్దమనిషి బటన్ నొక్కి అందించే ఎంగిలి మెతుకులకు ఆశపడితే పిల్లల భవిష్యత్ అంధకారమవుతుంది.

వైసీపీ గూండాలతో పోరాడేందుకు నేను సిద్ధం. యువత కూడా సిద్ధం కావాలి. మీపై కేసులు పెడితే నేను కూడా జైలుకు వస్తా.. కేసులకు భయపడేది లేదు. అవినీతితో కూరుకుపోయిన ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం.

**- పవన్ కల్యాణ్**

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో మరిన్ని అరెస్టులు!

(మొదటి పేజీ తరువాయి)

మరికొన్ని ప్రాంతాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. మరోవైపు మొయినాబాద్ ఫాంహౌసలో పట్టుబడ్డ ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌ల నెట్‌వర్క్‌ను ట్రేస్ చేస్తోంది. నిందితుల కాల్ డేటా, డైరీల ఆధారంగా కీలక సమాచారం కోసం శనివారం నుంచే సోదాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఫిల్మ్‌నగర్‌లోని నందకుమార్‌కు చెందిన డెక్కన్ కిచెన్ హోటల్, షేక్‌పేట, చైతన్యపురిలోని ఆయన ఇళ్లలో సోదాలు నిర్వహించారు. మరోవైపు ప్రధాన నిందితుడైన రామచంద్ర భారతికి చెందిన ఫరీదాబాద్, ఆయన ఎక్కువగా తిరిగే కేరళలో ఆదివారం సోదాలు చేశారు. ఇక తిరుపతిలోని సింహయాజికి చెందిన ప్రాంతాల్లో పలువురిని విచారించినట్లు సమాచారం. సింహయాజి.. తిరుపతిలోని కపిలతీర్థ మార్గంలో భారతీ నిలయం అపార్టుమెంట్‌లో నివాసముంటూ ఓ పీఠాన్ని నిర్వహించినట్లు సమాచారం ఉండడంతో పోలీసులు అక్కడికి వెళ్లి ఆరా తీశారు. దీంతోపాటు ఫాంహౌసలో అరెస్టు చేసిన సమయంలో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాపను పోలీసులు విశ్లేషించారు. గడచిన కొన్నేళ్ల నుంచి వారి కాల్ డేటాను సేకరించారు. ఇందులో లభించిన ఆధారాల మేరకు.. కాల్స్‌లో రికార్డయిన నంబర్ల వారీగా సంబంధిత వ్యక్తులను పోలీసులు వివరణ కోరే అవకాశాలున్నాయి. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టడంతో వారి పాత్ర కూడా ఉన్నట్లు తేలితే అలాంటి వారిని కూడా నిందితుల జాబితాలోకి చేరుస్తామని పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

### న్యాయనిపుణులతో సిట్ బృందం సమావేశం

ఎమ్మెల్యేల కొనుగోలు యత్నాలకు సంబంధించి శాంతిభద్రతల పోలీసులు నమోదు చేసిన కేసు విచారణ ఏసీబీ కోర్టులో జరుగుతోంది. ఇందులో పలువురు ప్రముఖుల పేర్లు ఉండడంతో న్యాయపరమైన అంశాలపై చర్చించేందుకు సీవీ ఆనంద్ నేతృత్వంలోని సిట్ బృందం రెండు రోజుల్లో న్యాయనిపుణులతో ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఆడియో, వీడియో టేపుల్లో నిందితులు ప్రస్తావించిన వ్యక్తులకు తమ వద్ద ఉన్న ఆధారాలతో ఏయే సెక్షన్ల కింద నోటీసులు జారీ చేయవచ్చుననే వివరాలను వారి ద్వారా తెలుకోనుంది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మ నెట్‌వర్క్‌పై సిట్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో భాగంగానే ఢిల్లీ, ఫరీదాబాద్, కేరళలో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. మరోవైపు సింహయాజి తిరుపతి నుంచి హైదరాబాద్‌కు చేరుకోవడానికి విమాన టికెట్‌ను ఒక జాతీయ పార్టీకి చెందిన నాయకుడి బంధువు బుక్ చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫాంహౌసలో డీల్ జరిగిన రోజు కారులో పోలీసులు స్వాధీనం చేసుకు ఓ బ్యాగ్‌కు విమాన బోర్డింగ్ పాస్‌కు సంబంధించిన స్టిక్కర్‌ను గుర్తించారు. ఆ కోణంలో సింహయాజి ఎప్పుడు వచ్చిందీ, టికెట్ బుకింగ్ ఎలా జరిగిందనే అంశాలపై సిట్ బృందం ఆరా తీసినట్లు తెలిసింది. మొత్తంగా సిట్ బృందం ఈ వారం రోజుల్లో జరిపే దర్యాప్తు అత్యంత కీలకంగా మారనుంది. ఫోరెన్సిక్ నివేదిక సిట్ చేతికి అందడంతోపాటు సోదాలు కూడా కొలిక్కి రానున్నాయి.

### ఎమ్మెల్యేలకు బెదిరింపు కాల్స్

హైదరాబాద్ సిటీ నెట్‌వర్క్: ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఓవైపు దర్యాప్తు కొనసాగుతుండగా.. నిందితులు ప్రలోభ పెట్టాలని ప్రయత్నించిన నలుగురు ఎమ్మెల్యేలకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. తమకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి రాయదుర్గం పోలీసస్టేషన్‌లో, రేగా కాంతారావు ఘట్‌కేసర్‌లో, హర్షవర్ధన్‌రెడ్డి బంజారాహిల్స్‌లో, గువ్వల బాలరాజు గచ్చిబౌలి పోలీసస్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. కేసును ఉపసంహరించుకోవాలని, లేదంటే ఐటీ, ఈడీ రైడ్‌లు జరుపుతామని, చంపేస్తామని బెదిరిస్తూ కొన్ని రోజులుగా తనకు పలు నెంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను తాండూరు అభివృద్ధి కోసమే పెద్ద రిస్క్ తీసుకున్నానని, లేదంటే రూ.100 కోట్లు తీసుకునే వాణి కదా! అని ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి తన నియోజకవర్గానికి చెందిన కొందరు యువకులతో అన్నారు. కాగా, ఎమ్మెల్యేల ఫిర్యాదులతో నమోదైన నాలుగు కేసులతో కలిపి ప్రలోభాల వ్యవహారంలో కేసుల సంఖ్య 6కు పెరిగింది. మొదటి కేసును మొయినాబాద్ పోలీసస్టేషన్‌లో నమోదు చేయగా, ఆ తర్వాత ఈ కేసులో ప్రధాన నిందితుడైన రామచంద్రభారతి.. రెండు ఆధార్ కార్డులు కలిగి ఉన్నాడంటూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు మరో కేసు నమోదు చేశారు.

# విశ్వవిజేత ఇంగ్లండ్

మెల్‌బోర్న్: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన ఇంగ్లండ్ జట్టు ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో ఈ జట్టు 5 వికెట్ల తేడాతో గెలిచింది. ఓవరాల్‌గా ఇంగ్లిష్ టీమ్‌కిది రెండో టైటిల్. 2010లో తొలిసారి ఈ ఫార్మాట్‌లో వరల్డ్‌కప్ సాధించింది. అలాగే 2019 వన్డే వరల్డ్‌కప్ కూడా వీరి దగ్గరే ఉండడం విశేషం. అటు 1992 వన్డే వరల్డ్‌కప్ మాదిరే ఇప్పుడూ తామే గెలుస్తామని ఆశలు పెట్టుకున్న పాక్‌కు భంగపాటే ఎదురైంది. బౌలింగ్‌లో సామ్ కర్రాన్ (4-0-12-3) అద్వితీయ బౌలింగ్‌తో చెలరేగగా.. బ్యాటింగ్‌లో బెన్ స్టోక్స్ (49 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 52 నాటౌట్) నిలకడైన ఆటతీరుతో తుదికంటా నిలిచి జట్టును గట్టెక్కించాడు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 137 పరుగులు చేసింది. షాన్ మసూద్ (38), బాబర్ ఆజమ్ (32), షాదాబ్ ఖాన్ (20) మాత్రమే రాణించారు. రషీద్, జోర్డాన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లండ్ 19 ఓవర్లలో 5 వికెట్లకు 138 పరుగులు చేసి గెలిచింది. బట్లర్ (26), బ్రూక్ (20), మొయిన్ అలీ (19) అండగా నిలిచారు. రౌఫ్‌కు రెండు వికెట్లు దక్కాయి. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 'మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్'గా సామ్ కర్రాన్ నిలిచాడు.

### ఆదిలో ఝలక్ తగిలినా..:

ఇంగ్లండ్ ముందున్న లక్ష్యం.. కేవలం 139 పరుగులే. కానీ ఈ సాధారణ లక్ష్యాన్ని కాపాడుకునేందుకు పాక్ పోరాడిన తీరు ఉత్కంఠనే రేపింది. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ హేల్స్ (1)ను షహీన్ సూపర్ ఇన్‌స్వింగర్‌తో బౌల్డ్ చేసిన తీరు వహ్వా అనిపించింది. ఆ తర్వాత బట్లర్, సాల్ట్ (10) స్కోరును గాడిన పెట్టే ప్రయత్నం చేశారు. కానీ పేసర్ రౌఫ్ తన వరుస ఓవర్లలో ఈ ఇద్దరినీ పెవిలియన్‌కు చేర్చడంతో పవర్‌ప్లేలోనే జట్టు 3 వికెట్లు కోల్పోయింది. అయితే వెటరన్ స్టార్ స్టోక్స్ క్రీజులో కుదురుకోవడం జట్టుకు కలిసివచ్చింది. నాలుగో వికెట్‌కు 39 పరుగుల భాగస్వామ్యం తర్వాత 13వ ఓవర్‌లో బ్రూక్స్‌ను షాదాబ్ అవుట్ చేశాడు. అప్పటిదాకా ఇన్నింగ్స్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ 16వ ఓవర్‌లో బ్యాట్ ఝుళిపించిన స్టోక్స్ 4,6తో 13 రన్స్ సాధించాడు. తర్వాతి ఓవర్‌లో మొయిన్ అలీ మూడు ఫోర్లు బాది 16 రన్స్ రాబట్టడంతో ఒక్కసారిగా జట్టుపై ఒత్తిడి తగ్గింది. 19వ ఓవర్‌లో అలీ వెనుదిరిగినా స్టోక్స్ మరో ఫోర్, సింగిల్‌తో విజయనాదం చేశాడు. ఐదో వికెట్‌కు ఈ జోడీ 48 పరుగులు అందించారు.

### సూపర్ సామ్:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాక్‌ను పేసర్ సామ్ కర్రాన్, లెగ్ స్పిన్నర్ రషీద్ రెండు వైపులా తీవ్ర ఒత్తిడిలోకి నెట్టారు. ఈ జోడీ 25 డాట్ బాల్స్ వేయడం విశేషం. దీంతో పరుగులను సాధించేందుకు ఈ జట్టు అష్టకష్టాలు పడింది. ఫామ్‌లోకి వచ్చిన ఓపెనర్లు బాబర్, రిజ్వాన్‌ల నుంచి ఈసారి శుభారంభం దక్కలేదు. బంతికో పరుగు చొప్పున సాధించిన రిజ్వాన్‌ను ఐదో ఓవర్‌లోనే కర్రాన్ బౌల్డ్ చేశాడు. ఇక బౌన్సీ, పేస్ ఉన్న పిచ్‌పై రషీద్ మాత్రం అద్భుత టర్న్‌తో మధ్య ఓవర్లలో పాక్‌ను కట్టడి చేశాడు. 12వ ఓవర్‌ను మెయిడిన్‌గా వేయడంతో పాటు ఓ చక్కటి గూగ్లీతో బాబర్‌ను రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేశాడు. ఆ వెంటనే ఇఫ్తికార్‌ను స్టోక్స్ డకౌట్ చేయడంతో 85/4తో పాక్ కష్టాల్లో పడింది. ఈ సమయంలో మసూద్, షాదాబ్ కాసేపు ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ డెత్ ఓవర్లలో కర్రాన్ ఎప్పటిలాగే చెలరేగి మసూద్‌తో పాటు నవాజ్ (5)ను పెవిలియన్‌కు చేర్చడంతో పాక్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. కర్రాన్, జోర్డాన్ ధాటికి చివరి నాలుగు ఓవర్లలో ఈ జట్టు కేవలం ఒక ఫోర్ మాత్రమే సాధించింది.

### 2019 వన్డే వరల్డ్‌కప్‌లోనూ..

మూడేళ్ల క్రితం లార్డ్స్‌లో జరిగిన వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లోనూ బెన్ స్టోక్స్ హీరోచిత ఇన్నింగ్స్‌తో జట్టుకు టైటిల్ అందించాడు. కివీసపై 242 పరుగుల ఛేదనలో ఓ దశలో జట్టు 86/4 స్కోరుతో ఓటమి వైపు పయనించింది. కానీ మరో ఎండ్‌లో స్టోక్స్ అసమాన పోరాటంతో అజేయంగా 84 పరుగులు సాధించి బట్లర్‌తో ఐదో వికెట్‌కు 110 రన్స్ జోడించాడు. దీంతో జట్టుకు ఓటమి తప్పి మ్యాచ్ టై అయింది. ఇక సూపర్ ఓవర్‌లోనూ బరిలోకి దిగి స్టోక్స్ 8 రన్స్ సాధించాడు. అదీ టై కావడంతో బౌండరీల సంఖ్య ఆధారంగా ఇంగ్లండ్ విజేతగా నిలిచింది.

## స్వర్గీయ కాళోజీ నారాయణ రావుకి జోహార్ అర్పించిన బొల్లా శివశంకర్



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం, వార్త మిర్రర్ అక్టోబర్ 13 : ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకునుడు మనను మనం తక్కువ చేసుకున్నట్లె.అని మాజీ జడ్ పి టి సి అఖిల భారత పద్మశాలి రాజకీయ అధ్యక్షులు బొల్లా శివశంకర్ అన్నారు ఈ బానిస భావన పోవాలె. నే నెన్నో సార్లు చెప్పిన. భాష రెండు తీర్లు ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష. పలుకు బడుల భాషగావాలె. కాళోజీ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం ప్రతిధ్వని కాళోజి నారాయణరావు రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం కాళోజి. కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి. పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి నిరంకుశత్వానికి అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు అని బొల్లా శివశంకర్ అన్నారు

## సీపీఎస్‌పై కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ వ్యాఖ్యలు సరికాదు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : నూతన పెన్షన్ విధానానికి సంబంధించి ఉద్యోగులు జమ చేసిన సొమ్ము వెనక్కి రాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించటం సరికాదని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు.ఆదివారం మిర్యాలగూడలో ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం ఉద్యోగుల జీవితాలను చిన్నాభిన్నం చేసిన దుర్మార్గపు విధానం అన్నారు. ఈరోజు దేశ వ్యాప్తంగా అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల పోరాటాల వలన చాలా రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ పై నిర్ణయం తీసుకుంటున్నారని అన్నారు. .ప్రభుత్వం 2004 తర్వాత నియామకమైన ఉద్యోగుల ప్రయోజనాలు కాలరాసే విధంగా వ్యవహరిస్తే ఉద్యమం తప్పదని అన్నారు.సీపీఎస్ విధానం .వల్ల కుటుంబాల సామాజిక భద్రత పట్ల ఆందోళన చెందుతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా సిపిఎస్ కు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల పోరాటం స్ఫూర్తి దాయకం అని అన్నారు.ఉద్యోగుల పోరాటం వల్ల ఎన్నికలకు వెళు_న్న ప్రతి రాష్టం లోని పార్టీలు సీపీఎస్ రద్దు అంశాన్ని అజెండాలో రూపొందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పసుల కాశీయాదవ్,తోట యోగేందర్, నాగరాజు ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా మా ఘన నివాళులు అర్పించిన కప్పాటి పాండురంగా రెడ్డి



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 13 : ప్రజల గురించి, ప్రజలకోసం, ప్రజల భాషలో కవిత్వం రాసిన అచ్చమైన ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిన్నప్పటినుంచి చివరి శ్వాస వరకూ స్వేచ్ఛకోసం పరితపించిన వ్యక్తి మన కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా మా ఘన నివాళులు అర్పించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడైన ఆయన తెలంగాణ తొలితరం ఉద్యమనేత అన్యాయాలకు దోపిడీలకు ధనస్వాముల పెత్తనాలకు వ్యతిరేకంగా కలం చేతబట్టి తెలంగాణ ప్రజలందరికీ ఆప్తులయ్యారు కాళోజీ అని అన్నారు



## మహా పడిపూజ లో పాల్గొన్న ఆర్ ఎల్ ఆర్

నాచారం,వార్తా మిర్రర్ నవంబర్13:ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్లో గురుస్వామి బిక్షపతి చారి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామి వారి ఆశీస్సులు,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గురుస్వామి తవిడబోయిన గిరిబాబు,వినోద్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్,చర్చ్ కాలనీ రాజు,ఎయిమ్స్ చైర్మన్ షబ్బీర్,కరిపే మల్లికార్జున్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న సంగారెడ్డి కలెక్టర్

మిర్యాలగూడ వార్తమిర్రర్ : నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని పార్తూ నాయక్ తండా తన స్వగ్రామములో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల ప్రత్యేక పూజ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆడావత్ శరత్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప, ఆంజనేయ స్వామి మాలాధారులకు బిక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కఠోర శ్రమతో దైవభక్తిలో స్వాములు నిమగ్నం కావడం మంచి పరిణామన్నారు. ప్రజల మేలు కోరుతూ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రజలు ఆనంద ఉత్సవాల మధ్య గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహేందర్ నాయక్,జితేందర్ నాయక్,జైత్రమ్ నాయక్,సర్పంచ్ ఆనంద నాయక్, ఆంజనేయ, అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కొరకై ఉద్యమించండి

వార్త మిర్రర్, కోరుట్ల 13 : కార్మిక హక్కుల కొరకు నిరంతరం పోరాడి సాధించిన చరిత్ర ఏఐటియుసి దేనిని, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల మల్లేశం టేకుమల్ల సమ్మయ్య అన్నారు. దేశంలోని కోట్లాదిమంది సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం, కార్మిక వర్గాన్ని సంఘటితం చేస్తూ వారి వారి వృత్తులతో పని చేస్తూ, దోపిడీకి గురవుతున్న వారి కార్మిక సంఘాలను, నెలకొల్పి పోరాట మార్గాలను విషాధికరించుటకై ,1920 అక్టోబర్ 31 నాడు దేశంలో మొట్టమొదటి సారి బొంబాయి నగరంలో ఏఐటియుసి స్థాపించడం జరిగిందన్నారు. 44 రకాల చట్టాలను తీసుకువచ్చిన ఘనత ఏఐటియుసి కే దక్కిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడి దారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. కార్మిక వర్గానికి సమాన పనికి, సమాన వేతనం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత బోనస్లను, ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. కార్మికులందరూ సంఘటితంగా ఉండి, పోరాటాల ద్వారా,హక్కుల సాధన సాధ్యమవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడల్ వంచి, కార్మిక లోకం ఐక్యతతో కనీస వేతన జీవోలు, కనీస పెన్షన్ కొరకై పోరాడాలని, పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు సుతారిరాములు, ఎండి ముక్రం, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రామిల్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా అరుణ పథకాన్ని ఎగురవేశారు. అమరవీరులకు



ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నేతలు కొక్కుల శాంత ఏన్నం రాధా,మేకల సాయిస్వరి, ఎండి రజియా ఉస్మాన్, రామెల్ల రాంబాబు, చిన్నవేణి దశరథం, శ్రీ గాదె దేవదాస్, పద్మ ,రాడం అశోక్ ,అందే వంశీకృష్ణ, మ్యాదరి గణేష్ ,కొక్కుల గంగాధర్, సామల రాజేశం, సిపిఐ జిల్లా నేత చెన్నె విశ్వనాథములు తో, పాటు బీడీ హమాలీ భవన నిర్మాణ అంగన్వాడీ టీచర్ హెల్పర్ మున్సిపల్ వర్కర్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# సగరులు సంఘటితంగా పోరాటం చేయాలి

### సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపు



యాదాద్రి వార్త మిర్రర్ : జాతి ప్రయోజనాల కోసం సగరులు సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం అంజయ్య నగర్ సగర సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మోడల రవి సగర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు ప్రాంతీయ సంఘాల కార్యవర్గాలు హాజరయ్యాయి. గ్రేటర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న లక్షలాది మంది సగరుల జీవితాలలో వెలుగులు నిండాలంటే సంఘటితంగా చైతన్యమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అందుకోసం అవసరమైతే త్వరలోనే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో సగర గర్జన పేరుతో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. జాతి ప్రయోజనాల కోసం సంఘటితం కావడంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సగర కుల జనగణన త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సగర సంఘం. నాయకులు ,కార్యవర్గ సభ్యులు,ప్రాంతీయ సగరసంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు,యువజన సంఘాల అధ్యక్ష కార్యదర్శ కోశాధికారులు హాజరు అయినారు.గ్రేటర్ సగర సంఘం తీర్మానించిన తీర్మానాలు ఏకగ్రీవంగ ఆమోదించడం జరిగినది.

# పార్టీలకు అతీతంగా కుల సంఘాల అభివృద్ధికి కృషి

### కన్నుల పండుగ కమ్మ సంఘం ఆత్మీయ సమ్మేళనం

### ఆట,పాట ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నాచారం,వార్తా మిర్రర్ నవంబర్13:పార్టీలకు అతీతంగా కుల సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు సూచించారు.ఆదివారం చర్లపల్లి లోని శ్రీకృష్ణ కన్వెన్షన్ లో కాకతీయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్మ సంఘం కాప్రా, నాగారం, దమ్మాయిగూడ, కీసర విభాగాల కమ్మవారి కార్తీకమాస వనభోజనాలు, ఆత్మీయ సమ్మేళనం' సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేలాదిమంది కమ్మ సంఘం సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావుతో పాటు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో కుల సంఘాలు క్రియాశీలక పాత్రను పోషిస్తున్నాయని అన్నారు. సమాజ శ్రేయస్సుకు సభ్యులు కృషి చేయాలని వెంకటేశ్వరరావు అన్నారు. సభ్యులందరూ సమైక్యంగా ఉండి ఓటు అనే ఆయుధంతో హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ కమ్మ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. కమ్మ సంఘం సభ్యులు సంఘటితమై సమాజానికి దశా దిశా నిర్దేశం చేయాలని సూచించారు. మాజీ విప్ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మారిన పరిస్థితులకు అనుగుణంగా అన్ని విషయాల్లోనూ కుల సంఘాల పాత్ర పెరిగిందని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా సంఘాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ నెల 20వ తేదీన ఆదివారం నగరంలోని ఖనా మెట్ లో రూ. 400 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్మ సంఘం భవన నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పలువురు



వక్తలు కోరారు. తెలంగాణ కమ్మవారి సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంఘం గౌరవ అధ్యక్షులు ఇమేజ్ సివి రావు, అధ్యక్షులు అరికపూడి గాంధీ ఆధ్వర్యంలో లక్ష మంది కమ్మ సోదరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్, ఎస్ వి. కృష్ణా ప్రసాద్, పోట్లూరు రామకృష్ణారావు, జనాభ్యుదయ సంఘం అధ్యక్షులు పోట్లూరు పాండు రంగారావు, సిబిఆర్. ప్రసాద్, టిజికె. మూర్తి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మన్నె సుబ్రహ్మణ్యం, అడుసువెల్లి విజయకుమార్, ముప్పు శ్రీలత, నీరుకొండ సతీష్ బాబు, సీహెచ్ సాంబశివరావు, ఉప్పలపాటి మధు, పివివి. ప్రసాద్, ఎన్. విశ్వేశ్వరరావు,మేకా ప్రసాద్, చనుమోల బోసు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గంలో బిర్ల అయిలయ్య సేవలు

### ఆపదలో ఉన్నవారికి చేయూత



యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో టీపీసీసీ మెంబర్ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య పర్యటించారు..దీంట్లో భాగంగా పలు మండలాల్లో పలు గ్రామంలో పలు కుటుంబాల్లో పలువురిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు..పరామర్శించిన కుటుంబాల్లో..యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో సరోజ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం అలాకుంట్ల శాంతమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసారు.యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన గవ్వలు సిద్ధరాములు పార్టీల ఘర్షణలో గాయపడ్డారు. దీంతో వారిని పరామర్శించి మనోధైర్యంన్నీ అందిచారు.ఆలేరు మండలం శ్రీనివాస్ పూర్ గ్రామానికి చెందిన వడ్ల ఉప్పలయ్యా రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.ఆలేరు మండలం శ్రీనివాస పూర్ గ్రామానికి చెందిన చౌడ బోయనర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు,ఆలేరు మండలం శ్రీనివాస్ పూర్ గ్రామంలో పారుపల్లి శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేసారు.ఆలేరు మండలం శారజిపేట గ్రామంలో అలకుంట్ల సునీల్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.బొమ్మలరామరంమండలం కంచల్ తండా గ్రామానికి చెందిన మలోత్ రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతడి పరామర్శించారు.బొమ్మలరామారం మండలం మైలారం గ్రామంలో దత్తారి నర్సయ్య రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ళు విరిగిపోవటం తో అతడిని పరామర్శించారు.ఆలేరు పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాము అనిత అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో పాము అనిత ను పరామర్శించిన

# చిన్నారి భవ్యకు అండగా నిలిచిన ఐక్యత ఫౌండేషన్

### ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.. ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి భవ్యను ఆదివారం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి భవ్యను పరామర్శించి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన మందులను అందించారు ఏమాత్రం దిగులు చెందకు అమ్మ నీకు అన్నీ విధాలుగా చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అండగా ఉంటారనిభరోసా కల్పించి నీకు ఉజ్జ్వలమైన భవిష్యత్తు ఉంటుందని అన్ని ఛేదించి ముందుకు సాగాలని భవ్య ను ఆశీర్వదించారు చిన్న తనంలోనే నీకు ఎంత కష్టం వచ్చిందమ్మా అని చలించిపోయిన ఐక్యత చైర్మన్ రాఘవేందర్ రెడ్డి ఆలనాపాలనా చుసే తల్లీ లేక మధు మేహానికి గురై అవస్థలు పడుతున్న చిన్నారి భవ్యను అక్కున చేర్చుకున్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మ చేతి గుండా గోరుముద్దలు తినాల్సిన వయసులో అమ్మ కానరాని లోకాలకు విడిచి పోవడంతో అమ్మా అమ్మా అంటూ గుక్కపెట్టుకుంటూ ఏడుస్తూ అంతలోనే ఆ చిన్నారికి మధుమేహం తోడై అవస్థలు పడుతున్న చిన్నారి భవ్య చిన్నారి భవ్య తల్లీనీ కోల్పోవడం అంతలోనే మధుమేహం వ్యాధికి గురవ్వడం ఓ పక్క కన్నా తల్లి లేక మందులు కొనలేని పరిస్థితుల్లో ఆ కుటుంబం ఉండటంతో ఆ చిన్నారికి నేను ఉన్నాను అమ్మ దిగులు చెందకుఅని అక్కున చేర్చుకున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చిన్నారి భవ్య కుటుంబం బీద పరిస్థితి ఉండటంతో మధుమేహ వ్యాధికి సంభందించిన మందులు కొనలేక ఆ కుటుంబం



దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చిన్నారి వ్యాధికి సంబంధించిన మందులను సమకూర్చారు ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఇలా పేర్కొన్నారు



## మాజీ సైనికుల సంక్షేమ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ సైనికులకు అండగా ఉంటానని అన్నారు,మాజీ సైనికుల భవనానికి 10 లక్ష రూపాయలు ప్రకటించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు, దేశానికి సేవ చేసిన మాజీ సైనికులకు అండగా ఉంటామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు, మాజీ సైనికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు రుక్మద్దీన్, అధ్యక్షులు సి.బ్రహ్మచారి,ఉపాధ్యక్షులు టి.పి.రెడ్డి, కృష్ణయ్య, కోశాధికారి శంకర్ గౌడ్,పర్వతాలు గౌడ్, వెంకటేశ్వర్లు, దాసు,తర్నికల్ ఎంపీటీసీ సభ్యులు పవన్ కుమార్ రెడ్డి,బాల్ రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,గణేశ్, హసన్,షఫీ,శేఖర్,శివకృష్ణ, రంజిత్ రెడ్డి,శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు



## యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్టును అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలపరిధిలోని పెద్దపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల తుంకీ బండ తాండ యువకులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమాకూర్చిన క్రికెట్ కిట్టు ను ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి గ్రామానికి చేందిన యువత కు అందించారు సందర్భంగా చైర్మన్ రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య తోపాటు తదితరులు ఉన్నారు



## బాధితుల కుటుంబాలను పరామర్శించి, 8000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం పెద్ద పూర్ గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి కాషాన్న, నేరేటి నర్సింహా అనారోగ్యం తో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాలకు పరామర్శించి,4000/- చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, రూపం వెంకట్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,రాజశేఖర్, వెంకటయ్య, మహేష్, సుమన్ నాయక్,శ్రీ రాములు, బన్నే శేఖర్, శ్రీ ఆదివాసీ,,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



## టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జంతుక వెంకటయ్య మాతృమూర్తి జంతుక బాలమ్మ ఇటీవల అనారోగ్యం తో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి పరామర్శించినారు ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ కుమార్,సైదులు, వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లాలయ్య, తెలంగాణ ఉద్యమ కారుడు శ్రీరాములు, రూపం వెంకట్ రెడ్డి, సుమన్ నాయక్, బన్నే శేఖర్, శ్రీ ఆదివాసీ, శ్రీకాంత్, పాల్గొన్నారు



## కుటుంబ సమేతంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు సుధా గాని హరి శంకర్ గౌడ్.

## హనుమాన్ నగర్ లో పాదయాత్ర చేసి సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఎల్లమ్మ బండ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



ఎల్లమ్మ బండ, వార్త మిర్రర్ నవంబర్ 13 : ఎల్లమ్మ బండ 124 డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి హనుమాన్ నగర్ కాలనీలోని వీధిలో డ్రైనేజ్ మరియు రోడ్డు చాలా కాలంగా పెండింగ్లో ఉందని, వర్షం వచ్చినప్పుడల్లా గల్లీలో నీరు నిలిచిపోయి కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలియచేసారు. తక్షణమే కార్పొరేటర్ హనుమాన్ నగర్లో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు కొరకు ఎస్టిమేషన్ వేసి త్వరగా పనులు మొదలుపెట్టేలా చూడాలని అన్నారు, అదేవిధంగా ఉషముళ్ళపూడి ప్రధాన రహదారికి తులసివనం నుండి సిక్కులబస్తీ వరకు నిర్మిస్తున్న డివైడర్ నిర్మాణ పనులను కూడా పరిశీలించడం జరిగింది, కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, కాలనీ అధ్యక్షులు జి.ఇద్దయ్య, ఉపాధ్యక్షులు ఎం.డి శంషాద్, కోశాధికారి కె.అంజయ్య, కన్వీనర్ నిరంజన్, అడ్వైజర్ పి.లక్ష్మణ్ ముదిరాజ్, వెంకటేష్, శ్రీను, డి.లక్ష్మణ్, రుక్మద్దీన్, రమేష్, నజీర్ పాషా, ఇర్ఫాన్త్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు అందుకున్న యం.రాజేశ్ మరియు పి.సంతోష్ టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 13 : బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ,రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ చేతుల మీదుగా న్యూ డిల్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు అందుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజేశం మరియు రాష్ట్ర కో కన్వీనర్ పాతనబోయిన సంతోష్ కుమార్.సహకరించిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ కి టిఆర్ఆర్ఎస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు.ఈ అవార్డు ప్రదానోత్సవంలో జాతీయ రజక సీనియర్ నాయకులు నడిమింటి శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి దాదాపుగా ఐదు సం.లుగా రజక కులస్తుల కోసం వివిధ రకాల 19 కార్యక్రమాలు చేసి రికార్డు సృష్టించిన సంఘం టిఆర్ఆర్ఎస్, హక్కులకై, ముఖ్యంగా రజకులను ఎస్సీ జాభితాలో చేర్చాలని ఉద్యమాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రజకులను చైతన్యం చేస్తున్న సంఘంగా పేరు ప్రఖ్యాతులు గడిచింది. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితికి ముక్కెర రాజేశం 2018 లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అరంగ్రేటం చేసిన వారు అనేక కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.సింగరేణి కార్మికునిగా పని చేస్తూ తన ఉద్యోగానికి వాలెంటరి రిటైర్మెంట్ ఇచ్చి రజక జాతికోసం పోరాడుతున్న రజక బహుజన ఉద్యమకారుడు రాజేశం.జాతీయ అవార్డు అందుకున్న వారికి రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఉమ్మడి నల్గొండ జిల్లా వాసి రజక జాతిలో పుట్టిన యువనాయకుడు మృదు స్వభావి బహుజన నాయకుడు సేవ తత్పరుడు, అనాధలకు అభాగ్యులను కరోన సమయంలో ఆదుకున్న మహోన్నత వ్యక్తి. ఉత్తమ ప్రతిభ గల విద్యార్దిని, విద్యార్థులకు ప్రోత్సహిస్తూ నగదు అందజేయడం, రక్త దాన శిబిరాలు వివిధ సేవకార్యక్రమాలు చేసినందుకు గాను పాతనబోయిన




సంతోష్ కుమార్ ను గుర్తించి జాతీయ అవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితిలో రాష్ట్ర వ్యాప్తంగా రజక జాతిలో ఉన్న మేదావులను కవులను కళాకారులను సాహితి వేత్తలను ఉద్యమ కారులను గుర్తించి మంచి ఉన్నత స్థాయి విలువలు కలిగిన సంఘంగా తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు తెచ్చుకున్న సంఘం. రజక జాతిలో పుట్టిన ఎందరో.. ఇంకెందరో మహానుభావులకు గుర్తింపు రావాల్సి ఉన్నది. టిఆర్ఆర్ఎస్ వారిని గుర్తిస్తుంది ప్రోత్సహిస్తుంది.



## ఎమ్మెల్యేను కలిసిన చింతల్ హిందూ టెంపుల్ నూతన కమిటీ సభ్యులు

రంగారెడ్డి నగర్, వార్త మిర్రర్ నవంబర్ 13 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్ పరిధిలోని హిందూ టెంపుల్ కు చెందిన నూతన కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ తో పాటు ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వి.జగన్నాథం, జనరల్ సెక్రెటరీ డి.రమేష్, ట్రెజరర్ డి.దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



## సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ గోరటి శ్రీనివాస్

వెల్దండ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం పెద్దపూర్ గ్రామానికి చెందిన కీ,, శే,, సురేష్ దశదిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, రూపం వెంకట్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,రాజశేఖర్, వెంకటయ్య, మహేష్, సుమన్ నాయక్,శ్రీ రాములు, బన్నే శేఖర్, శ్రీ ఆదివాసీ,,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



## శ్రీరాం నగర్ లో శ్రీఎల్లమ్మ, పోచమ్మ, నాగదేవత ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 13 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి శ్రీరాం నగర్ ఎలో జరిగిన శ్రీఎల్లమ్మ, పోచమ్మ, నాగదేవత ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## జంగారెడ్డిపల్లి బిజెపి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు 50 మంది బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరిక

### ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : హైదరాబాద్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో, అమనగల్ మున్సిపల్ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిజేపి,కాంగ్రెస్,ఇతర పార్టీల నుంచి 50 మంది నాయకులు కార్యకర్తలు, అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ దుడ్డు ఆంజనేయులు యాదవ్,పబ్బు పరమేష్ గౌడ్ గార్ల అధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, ఎంపీటీసీ కుమార్, మున్సిపల్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా నిరంజన్ గౌడ్, కౌన్సిలర్ సోనా జైరామ్, చింతల్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆయిల్ మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు గుత్తి బాల స్వామి, సాయిలు, కిరణ్, ప్రసాద్, విటాయిపల్లి రమేష్, శ్రవణ్ మరియు మున్సిపల్ మరియు మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు

### ఎంపీ పోతుగంటి రాములు.. మున్సిపాలిటీ కన్వీనర్ డాక్టర్ పత్య నాయక్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు వర్ధంతి వేడుకలు అమనగల్లు మున్సిపాలిటీ కన్వీనర్ డా" పత్యనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ రాములు విచ్చేయడం జరిగింది అసమానతలు అన్యాయాల మీద తన పదునైన కలంతో ప్రశ్నించి, స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన తెలంగాణ సాంస్కృతిక సౌరభం ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళుల ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పల రాములు,అప్పం శ్రీను, ఎంగిలి రఘు,తల్లోజు రామకృష్ణ, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, ముక్కెరి కృష్ణయ్య, మాజీ వార్డ్ మెంబర్లు పూసల సత్యం, అల్లాజీ ,మల్లేష్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ రమేష్ నాయక్, టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఎనుమల్ల రమేష్ ,టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్, ఆమనగల్లు టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డేమోని



శివకుమార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ యాదయ్య,రైసల్, మద్దురి ఆనంద్, ముజాయుద్ వస్పుల శేఖర్ మత్తయ్య,ఆఫ్రోజ్అబ్బుబయ్య దేవేందర్ పరమేష్ ,శశి ,జంగయ్య లాలయ వెంకటాపురం శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## సరోజ అనారోగ్యంతో మృతి చందగా వారి పిల్లలకు ఆర్థికంగా ఆదుకొని భరోసానిచ్చిన ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట మండలం సాధు వెల్లి గ్రామంలో సరోజ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లలకు భరోసానిచ్చి ఆర్థిక సహాయం అందజేసిన ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి బీర్ల ఆయిలయ్యా

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి : కార్పొరేటర్




సరూర్ నగర్, వార్త మిర్రర్, నవంబర్ 13 : సరూర్ నగర్ డివిజన్ పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ సేవాదళ్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్ వ్యాప్తంగా వివిధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వృద్ధులు, వికలాంగులు, స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## సమాజం నాటకాలను ఆదరించి కళాకారులను ప్రోత్సహించాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : సమాజాన్ని చైతన్య పరిచే నాటకాలను ప్రజలు ఆదరించాలని త్యాగరాజ నాట్య కళాపరిషత్ అధ్యక్షులు తడక మల్ల రామచందర్ అన్నారు. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం ఆధ్వర్యంలో కీ,శే పులి శేషయ్య స్మారక నాటకోత్సవాలు మిర్యాలగూడ పట్టణములోని హౌసింగ్ బోర్డ్ లో గల శ్రీ వెంకటేశ్వర దేవస్థాన ప్రాంగణంలో ప్రారంభ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నాటకోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో నిర్మాణం అవుతున్న మినీ రవీంద్ర భారతి లో నిర్మాణ పనులు త్వరితగతంగా పూర్తి చేసి సంక్రాంతికి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. పుల్లభట్ల కృష్ణమూర్తి, పులి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు పుల్లభట్ల వెంకట రామశర్మ, లక్ష్మయ్య, సురభి కొండలరావులను సన్మానించారు.



## పారిశుద్ధ పనులను పరిశీలించిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

గడ్డిఅన్నారం, వార్త మిర్రర్, నవంబర్ 13 : గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శ్రీనగర్, శ్రీకృష్ణ నగర్ కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి శానిటేషన్ అధికారులతో కలిసి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. కాలనీ మూలమలుపు వద్ద ఏర్పాటుచేసిన డంపింగ్ డబ్బాలలో ఎప్పటికప్పుడు చెత్తను సేకరించాలన్నారు. పారిశుద్ధ పనులకు కాలనీవాసులు సహకరించాలని కోరారు.



## ఎల్ ఓ సి.సీఎం రిలీఫ్ ఫండ్ 2.50.000 రూపాయల చెక్కును అందించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎంబిబిఎస్ సీటు సాధించిన స్వాతికి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో వెల్దండ మండలం బోల్లంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము మాధవి కి సీఎం సహాయ నిధి కింద మంజూరైన2,50,000 రూపాయల ఎల్ ఓ సి. సీఎం రిలీఫ్ ఫండ్ చ చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది తర్వాత ఆమనగల్ మండలం అకుతోటపల్లి గ్రామ బర్ల వెంకటయ్య కూతురు స్వాతి ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

# కోరుట్లలో వికలాంగుల పెన్షన్ కోసం ధర్నా



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 13. : కోరుట్ల పట్టణ కేంద్రంగా వికలాంగుల జాయింట్ ఆక్షన్ కమిటీ అబ్దుల్ అజీజ్ మరియు జగిత్యాల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు సంయుక్తంగా స్థానిక సినారే భవన్లో దివ్యాంగుల సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో కోరుట్ల డివిజన్ మరియు కోరుట్ల మండల కమిటీ లను ఎన్నిక చేయడం చేశారు. దివ్యాంగుల ఆసరా పెన్షన్ల ప్రతి నెల సరైన సమయంలో రాక ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వాన్ని తెలిసేలా కోరుట్ల బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర రాస్తారోకో మరియు ధర్నా కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ అబ్దుల్ అజీజ్, జగిత్యాల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మాదాస ప్రవీణ్, కార్యదర్శి రాజేష్ కోరుట్ల మండల అధ్యక్షులు దేవదాస్, కార్యదర్శి ఓం ప్రకాష్ కథలాపూర్ మండల్ అధ్యక్షులు గుగులోతు రవి నాయక్.కోరుట్ల డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మనోజ్ ,చంద్రయ్య మండల వివిధ గ్రామాల దివ్యాంగ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పెండింగ్ పనులను పూర్తి చేయించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కోరిన కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, నాయకులు మహ్మద్ రఫీ



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 13 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్లలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయించాలని కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, నాయకులు మహ్మద్ రఫీ ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులతో చర్చించి పనులు పూర్తయ్యేలా చూస్తానన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరమును ప్రారంభించిన ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి.... ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 13 : కొత్తపేట సౌభాగ్య పురం కాలని లోని లయన్స్ క్లబ్ కొత్తపేట భవనంలో స్నేహా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సాధూరాం కంటి ఆసుపత్రి మరియు బాగ్యలత ఆసుపత్రి వారి వైద్య సిబ్బంథితో నిర్వహించిన ఉచిత షుగర్ బి.పి, కొలెస్ట్రాల్ పరీక్షలు కంటి పరీక్ష శిబిరంలో ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ఈ శిబిరంలో ఉచితంగా లభించు షుగర్ బి.పి కొలెస్ట్రాల్ పరీక్షలు, కంటి పరీక్ష తదితర వైద్య సేవలను పరిసరప్రాంత కాలనీల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్నేహా ఫౌండేషన్ చైర్ పర్సన్ అనురాధ,విజయ రంగ,కృష్ణ మోహన్ రెడ్డి, త్రివేది, తిరుమల రెడ్డి డాక్టర్ వరుణ్ బొద్దుల,జ్యోతి,గీత,సరస్వతి, సాధూరాం కంటి ఆసుపత్రి మరియు బాగ్యలత ఆసుపత్రి వారి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నటువంటి భారీ కేట్లను తొలగించాలి: ఎండి ఖయ్యూం పాషాలి



చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారి మీద తంగడిపల్లి రోడ్డు వద్ద ఉన్న క్రాసింగ్ దగ్గర ఏర్పాటుచేసిన భారీ కేట్లను తొలగించాలని డివైఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో భారీ కేట్ల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ట్రాఫిక్ సిఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం పాష మాట్లాడుతూ చౌటుప్పల్ నుండి తంగడపల్లి నారాయణపురం మునుగోడు చండూరు మండలాలకి వెళ్లడానికి ఏకైక మార్గంలో భారీ కేట్లని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అనేక రకమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అదేవిధంగా మున్సిపల్ కేంద్రంలోని రోడ్డు అవతలి భాగంలో ఉన్నటువంటి ప్రభుత్వ దావకానికి చిన్న పిల్లల హాస్పిటల్స్ కి అదేవిధంగా ప్రైవేట్ హాస్పిటల్స్ వెళ్లేందుకు ఇబ్బంది పడుతుందన్నారు

## ఘనంగా పద్మశాలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం



వార్త మిర్రస్, కోరుట్ల 13 : ఇటీవల మల్లాపూర్ మండల కేంద్రంలో కేఎంఆర్ గార్డెన్లో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల పద్మశాలి కార్యవర్గం. మండల అధ్యక్షులుగా అయ్యోరి దశరథం, ప్రధాన కార్యదర్శిగా పెంబి మహేందర్, ఉపాధ్యక్షులుగా వివేకానందం ,భూమేశ్వర్ కోశాధికారిగా విజయ్, కార్యదర్శిగా చిప్ప రాజేందర్, ప్రచార కార్యదర్శిగా మార్గం రాజేశ్వర్, మోర సతీష్, లు ఆదివారం రోజున ఘనంగా అన్ని గ్రామాల పద్మశాలి కుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా పద్మశాలి అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, సాంబార్ ప్రభాకర్, మర్రి సహదేవ్, గుంటుక విష్ణు, భోగ వెంకటేశ్వర్లు, ముల్క ప్రసాద్, గడ్డం మధు,తుమ్మ రాజేశం, ఏక్కలిదేవి అనిల్, చాట్ల గణేష్, రాపల్లి సురేష్, సిరిపురం రవీందర్, సాంబార్ శంకర్, విచ్చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ. పద్మశాలి కుల సభ్యులలో రాజకీయ చైతన్యం రావాలని రానున్న రోజుల్లో పద్మశాలి కుల బంధువులు రాజకీయపరంగా చైతన్యవంతులు కావాలని జగిత్యాల జిల్లా నుండి పద్మశాలి కుల బంధువులకు ఏ రకంగా సహాయమైన నాకు తోచిన విధంగా సహాయపడతానని పద్మశాలి అభ్యున్నతికి తోడ్పడాలని అలాగే నూతనంగా ఎన్నికైన మండల పద్మశాలి అధ్యక్షులు దశరథంకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన గోవిందాయి పల్లి తండావాసులు



కర్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం గోవిందాయి పల్లి తండా గ్రామవాసులు ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో భాగంగా గురునానక్ బాబూజీ గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గుడి నిర్మాణానికి నా సహాయ సహకారాలు ఉంటాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో గోవిందాయి పల్లి తండా గ్రామవాసులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్. కొండల్. జగన్. రమేష్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు



## గోకుల యాదవ సంఘం కార్తిక వన భోజన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 13 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్ హెచ్ఎంటీలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ గోకుల యాదవ సంఘం కార్తిక వన భోజన మహోత్సవంలో ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్ మరియు సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శ

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కునూరు సంజయ్ దాస్ గౌడ్ సతీమణి కునూరు రమ్య ప్రియ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఆమె పార్థిహ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తో తదితరులు పాల్గొన్నారు




## ముస్లిం మేనేజ్మెంట్ స్కూల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ టీచర్స్ అవార్డు ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్

గాజులరామారం,వార్త మిర్రర్ నవంబర్ 13 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్ బాపూజీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ ముస్లిం మేనేజ్మెంట్ స్కూల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ టీచర్స్ అవార్డు ఫంక్షన్ లో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉత్తమ టీచర్లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని సన్మానించిన మక్దుం నగర్ శివ స్వాములు

జగద్గిరిగుట్ట, వార్త మిర్రర్ నవంబర్ 13 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని జగద్గిరిగుట్ట డివిజన్ మక్దుం నగర్ లోని శ్రీశివ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి శివ స్వాములు ప్రత్యేకంగా ఆహ్వానించాన సందర్భంగా శివ మాలధారులు ఎమ్మెల్సీ ని సన్మానించారు. ఈకార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కార్పొరేటర్లు జగన్, రావుల శేషగిరి, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు మహ్మద్ రఫీ, గాజులరామారం డివిజన్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, శివ స్వాములు, ప్రజలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయులతో కలిసి చిన్నారిని ఆశీర్వదించిన సూదగాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణ పరిధిలోని శ్రీమాతా ఫంక్షన్ హాల్ లో బంజారాహిల్స్ వారి చిన్నారి జన్మదిన వేడుకలకు హాజరై కుటుంబ సభ్యులు కలిసి చిన్నారిని ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు హరిశంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు భారతీయ జనతా పార్టీ సభ్యులు భువనగిరి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 13 : శనివారం తెలంగాణ పర్యటనకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి బేగంపేట్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్.




## 9 వ కార్తీక మాస మహోత్సవ ఆత్మీయ సదస్సు

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 13 : మన్సూరాబాద్ పద్మశాలి సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో 9 వ కార్తీక మాస మహోత్సవ ఆత్మీయ సదస్సు లొ పాల్గొన ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్నం గణేష్ పాల్గొన్నారు



## పోలీస్ లాటి చార్జీలు గాయపడ్డ బిజెపి నాయకులను పరామర్శించిన బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు జె.యన్ సునీత వెంకట్

వార్త మిర్రర్, కోరుట్ల 13 : నిన్న రామగుండం లో మోదీ సభ వద్దకు వెళ్లకుండా పోలీసులు అత్యుత్సాహంతో కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకుల పై లాటి చార్జీలు చేసిన పోలీసులు ఈ లాఠీచార్జిలో కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ మదవేని నరేష్, అలాగే బీజేవైఎం నాయకులు బ్రహ్మం, తీవ్రంగా గాయపడ్డి కోరుట్ల లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్ కీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్ని పోలీసులు వారికి ధైర్యం చెప్పి, బిజెపి నాయకుల పై రైతులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు మాజీ జెడ్పీటీసీ జె.యన్ సునీతవెంకట్, వారితో బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## మునుగోడులో నేడు ధర్నా విజయవంతం చేయాలి



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : గొల్ల కురుమలను కేసీఆర్ ప్రభుత్వం మోసగించిన తీరును నిరసిస్తూ మునుగోడు నియోజకవర్గంలోని గొల్ల కురుమ సోదరుల భారతీయ జనతా పార్టీ, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేడు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మండల నాయకులు ఉప్పల లింగస్వామి కోరారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, గొల్ల కురుమ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా కంఠ మహేశ్వర స్వామి బోనాలు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయం వద్ద కంఠమహేశ్వర స్వామి బోనాలను ఏర్పాటు చేసి వనదేవతలకు కంఠమహేశ్వర స్వామికి వీర భవనం సమర్పించి గౌడ కులస్తులు మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం రాపర్తి బుచ్చయ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్,గీతా పనివారాల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య, ఆలయ కమిటీ సభ్యులు నీళ్ల రాజు గౌడ్, దూసరి వెంకటేష్ గౌడ్, బొమ్మగాని రఘు, రాపర్తి నిఖిల్, గణేష్, వీరమల్ల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మైసిగండి మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల మండలం మైసిగండి దేవాలయంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

### రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి




రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 13 : నేటి నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రంథాలయల ప్రాముఖ్యతను తెలిపే విధంగా వారోత్సవాలను నిర్వహిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తెలిపారు .నేటి సాంకేతిక యుగంలో గత పాలకుల వివక్ష వల్ల గ్రంథాలయాలు మరుగున పడిపోయినాయి. శిథిలావస్థలో వున్న పురాతన గ్రంథాలయ భవనాలు అందులో ఇరుకైన గదులు వుండి అపరిశుభ్ర పరిసరాలలో వుండి పాఠకులకు అసౌకర్యంగా వుండి అనుకూలంగా లేక మరియు అద్దె భవనాలలో కొనసాగుతున్నా వాటిని పాఠకులకు అనుకూలంగా వుండి అహ్లాదకరమైన వాతావరణం వుండి విజ్ఞానాన్ని పంచే పంచే పుస్తకాలు పాఠకులను ఆకర్షించేలా, చదువుకునేందుకు ప్రేరణ కలిగించేలా పోటి పరిరక్షలలో విజేతలుగా నిలుపేందకు దోహద పడేలా నూతన గ్రంథాలయాల నిర్మించాలన్నరాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కెటిఆర్ గారు అలోచనకు అనుగుణంగా పాఠకుల అభిరుచికి తగినట్లుగా అనేక నూతన గ్రంథాలయాల నిర్మాణం మరియు ఆధునికీకరణ చేయడం జరిగింది. ఇప్పుడు తరం మారుతోంది. దానికి తగినట్లుగా లైబ్రరీలు కూడా రూపం మార్చుకుంటున్నాయి.మన సమాజం విజ్ఞాన దాయక సమాజంగా ఎదగాలంటే గ్రంథాలయాలు అవసరమని, గ్రంథాలయాలను మనం కాపాడుకోవడం మన అందరి సామాజిక బాధ్యత అన్నారు.రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఒక జిల్లా కేంద్ర గ్రంథాలయం, 24 శాఖా గ్రంథాలయాలు మరియు 7 గ్రామీణ గ్రంథాలయాలు నిర్వహించబడుచున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయ భవనాల్లో శిథిలావస్థకు చేరిన షాద్ నగర్, శంషాబాద్, ఆమన్ గల్, మంచాల, కొత్తూరు మరియు షాబాద్ లలో గ్రంథాలయ సంస్థ నిధులతో రూ. 8.5 కోట్లతో నూతన భవనాలు నిర్మించబడుచున్నాయి. అందులో ప్రస్తుతం షాద్ నగర్ భవనం నిర్మాణం పూర్తి అయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. శంషాబాద్, ఆమన్ గల్ భవన నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయి. బడన్గ్ పేట్ లో రూ. 5.00 జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులతో అర్థ ఎకరం స్థలంలో అధునాతన హంగులతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మూడు అంతస్థుల భవనాన్ని నిర్మించి పాఠకులకు అందుబాటులోకి తేవడం జరిగింది. ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న నిరుద్యోగుల గురించి గ్రంథాలయ సంస్థ నిదులతో రూ. 10 లక్షలతో పుస్తకాలు అందుబాటులో ఉంచాం. త్వరలో జిల్లా గ్రంథాలయ సంస్థ నిదులతో రూ. 30 లక్షలతో జనరల్ పుస్తకాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. చేవెళ్ల, శేరిలింగంపల్లి, తారానగర్, వనస్థలిపురం మరియు కొందుర్గు మండల కేంద్రాల్లో నూతన భవనాలు నిర్మించుటకు స్థల సేకరణ జరుగుతుంది. జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులతోమంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో జిల్లాలోని గ్రామాల్లో పౌర పఠన మందిరాలు (పబ్లిక్ రీడింగ్ రూమ్స్) అధిక జనాభా కలిగిన గ్రామాల్లో ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రస్తుతం ప్రయోగాత్మకంగా బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడ, మీర్ పేట్ కందుకూరు మండలంలోని తిమ్మాపూర్, మాదాపూర్ మహేశ్వరం మండలంలోని మంఖాల్, రావిరాలలో పబ్లిక్ రీడింగ్ రూమ్స్ ప్రారంభించబోతున్నాం.జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 జనాభా కలిగిన ప్రతీ గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా గ్రంథాలయ ఏర్పాటు మరియు ప్రతి మండల కేంద్రంలో డిజిటల్ గ్రంథాలయ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం.విద్యార్థులకు చిన్న వయసులోనే గ్రంథాలయం అలవాటు అలవర్చుకోవాలనే ఆలోచనతో మరియు అందరికి గ్రంథాలయ సేవలు చేరువ చేయాలన్న ఆలోచనతో ప్రతి సంవత్సరం నవంబర్ 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జరుపుకొనే వారోత్సవాలు కరోనా ఎనికల నిబంధన వల్ల గత మూడు సంవత్సరాల నుండి జరుపుకోలేదు. కావున ఈ సంవత్సరం జరుపుకునే 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విద్యార్థులు, పాఠకులు మరియు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కొరారు

# ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను జయపథం చేయండి

చౌటుప్పల్ వార్త మిర్రర్: నవబంర్ 27, 28, 29 తేదీలలో జరిగే ఏఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలనీ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్ కోరారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో స్థానిక కార్మికులతో కలసి ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే 1920 సంవత్సరంలో ఆవిర్భవించిందని బ్రిటిష్ కాలంలోనే కార్మికుల హక్కుల కోసం పోరాడి చట్టాలు సాధించిన దేశంలోని మొట్ట మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని.ఎన్నో పోరాటాలు చేసి సాదించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమూలంగా మార్చివేస్తూ పెట్టబడిదారులకు అనుకులంగా చేస్తూ. కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలు నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులు కేంద్ర ప్రభుత్వం హారించి వేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది. కార్మికులకు ప్రాతినిద్యం వహిస్తున్న ఏఐటీయూసీ 3వ రాష్ట్ర సభలు యాదగిరి గుట్టలో నవంబర్ '27' న 20 వేల మందితో భారీ బహిరంగ సభ 28,29 వ తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన 1000 మంది ప్రతినిదులతో మహాసభ జరుగు తుందన్నారు. ఈ మహాసభలో కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపు కల్పన చేయబడుతుందని కావున కార్మికులు, ప్రజలు పెద్ద



ఎత్తున్న పాల్గొని మహాసభను జయప్రదం చేయలని కోరారు, ఈ ఆవిష్కరణలో సి.పి.ఐ.జిల్లా కార్యవర్గ సభ్యులు,బచ్చగొని గాలయ్య, సి.పి.ఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటియుసి మండల ఉపాధ్యక్షుడు పిల్ల శంకర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు టంగుటూరి రాములు,ఎస్ ఏ రహమాన్, పావగల్ల శంకరయ్య,ఉడుత రామలింగం,రండి నర్సింహ్మ,ఆరుట్ల నరేష్,కుక్క సైదులు,ఎండి అబ్బాస్, వెంకటయ్య,బోదుల మారయ్య,ఈశ్వర్,కస్తూరి శంకర్,లింగస్వామి,సంజీవ తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని రూ. 275.30 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, కార్పొరేటర్ కూన గౌరీష్ పారిజాత

1) దత్తాత్రేయ నగర్ లో రూ. 56.50 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు నిర్మాణ పనులు 2) దత్తాత్రేయ నగర్ లో రూ. 25.50 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు ప్యాచ్ వర్క్ అభివృద్ధి పనులు 3) బాల్ రెడ్డి నగర్ పార్క్ లో రూ. 11.00 లక్షల వ్యయంతో నూతనంగా ఓపెన్ GYM ఏర్పాటు 4) పద్మా నగర్ ఫేస్ – 1 లో రూ. 54.00 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు నిర్మాణ పనులు 5) కల్పనా సొసైటీలో రూ. 26.60 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు నిర్మాణ పనులు 6) చెరుకుపల్లి కాలనీ ఫేస్ –2 లో రూ.50.80 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు నిర్మాణ పనులు 7) మధు సుధన్ రెడ్డి నగర్ లో రూ.25.00 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు 8) ద్వారకాపురి కాలనీలో రూ.26.40 లక్షల వ్యయంతో సి.సి.రోడ్డు నిర్మాణ పనులుశంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్బులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయం: ఎమ్మెల్యే

### మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,మల్కాజ్గిరి ఏసిపి నరేష్ రెడ్డి

నాచారం,వార్తా మిర్రర్ నవంబర్13: ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి,మల్కాజ్గిరి ఏసిపి నరేష్ రెడ్డిలు ప్రశంసించారు.ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కి విశేష స్పందన లభించింది.ఉచిత వైద్య శిబిరంలో డెంటల్, బీపీ, షుగర్, కొలాస్ట్రాల్, బోన్ డెన్సిటీ టెస్ట్( బిఎండి) మినరల్,ఈసీజీ,చెవి వినికిడి పరీక్ష, జనరల్ ఫిజీషియన్,ఆర్థోపెడిక్ కన్సలేషన్,కంటి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు.359మందికి కంటి పరీక్షలు,170 మందికి దంత పరీక్షలు,152 మందికి చెవి పరీక్షలు,407 మందికి బీపీ షుగర్ పరీక్షలు మందికి ఈసీజీ బిఎండి పరీక్షలు,48 మందికి ఆర్థోపెటిక్ పరీక్షలు,280 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# పేద కుటుంబాలకు పెద్దన్నలా ఆరోగ్య భరోసాకు సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

హుజూర్ నగర్ నవంబర్ 13 వార్త ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణంలో పేద కుటుంబాల అనారోగ్య పరిస్థితులలో ఉన్న ప్రతి కుటుంబమునకు పెద్దన్న లా అండగా నిలుస్తున్న శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారం తో టీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి వార్డు కౌన్సిలర్లు 2వ వార్డు కౌన్సిలర్ జక్కుల శంభయ్య , 6 వ వార్డు కౌన్సిలర్ ములకలపల్లి రాం గోపి ఆధ్వర్యంలో వార్డుల పరిధిలోని లబ్ధిదారులు జే. రత్నమంజుల రూ. 60000/- వేలు, జక్కుల విజయ శ్రీ రూ. 28000/- వేలు ఏ. నాగమణి రూ. 36000/- వేలు సీఎం సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను బాధిత కుటుంబాల ఇంటి వద్దకు వెళ్ళి అందజేయటంతోపాటు విపత్కర పరిస్థితులలో తామెప్పుడూ అండగా ఉంటామని భరోసానివ్వడం జరిగినది. కృతజ్ఞతలు సీఎం సహాయ నిధి చెక్కులను అందుకున్నటువంటి బాధిత కుటుంబాల వారు ఆరోగ్య మరియు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తమ కుటుంబాలకు మానసికంగానూ - ఆర్థికంగానూ అండగా ఉంటూ మాకు మా ఇంటి వద్దకే పంపి సహాయం చేసినందుకు శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కి తామెప్పుడూ రుణపడి ఉంటామని వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మ, మాజి ఎం.పి.టీ.సి,



తండు వెంకటరత్నం గౌడ్, టి.ఆర్.యస్ మహిళా నాయకురాలు మంగమ్మ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర పారా బైల్డ్ ఇండస్ట్రీని ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి

### ఎంపీ పోతుగంటి రాములు.. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
### ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
### బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వంగూర్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : కల్వకుర్తి నియోజకవర్గం లోని వంగూరు గేటు సమీపంలోని శ్రీ వెంకటేశ్వర పారా బాయిల్డ్ ఇండస్ట్రీస్ ను ఆదివారం ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి మరియు నాగర్ కర్నూల్ ఎంపీ రాములు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు మండల జిల్లా నేతలు పాల్గొన్నారు.




## చెరుకుపల్లి నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ - అవగాహన కార్యక్రమం

డిండి నవంబర్ 13 వార్త మిర్రర్ : డిండి మండలం చెరుకుపల్లి గ్రామపంచాయతీలో పర్యావరణాన్ని కాపాడండి కాగితపు సంచులు, గుడ్డ సంచులనే వాడండి భవిష్యత్ మానవాళికి కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించండి చెరుకుపల్లి గ్రామంలోని నెహ్రూ యువకేంద్ర వారి అధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగానసదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో NYK వాలంటీర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసే ఈ ప్లాస్టిక్ ప్రమాదమని, దీని ప్రభావం గాలి, నేల, నీరు కాలుష్యం కావటానికి ముఖ్య కారణం అని తెలిసినా, కాస్త లాభం కోసం వ్యాపారులు, కొంచెం సౌకర్యం కోసం ప్రజలూ వాడుతున్నారు ఈ రోజు గ్రామంలోని వ్యాపార దుకాణాలలో పేపర్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది.... ఈ కార్యక్రమంలో రవి రమేష్ హరీష్ చాంద్ అనిల్ రియాజ్ పాలుగొన్నారు



## దళిత బంధు లబ్ధిదారులకు ట్రాక్టర్ కారు ను అందించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అవరణలో వెల్దండ మండలానికి సంబంధించిన ఇద్దరు లబ్ధిదారులకు దళిత బంధు కింద మంజూరైన 1) అజీలపూర్ గ్రామ వెంకటయ్య కి ట్రాక్టర్ 2) చేర్కూర్ గ్రామ నాగయ్య కి కారులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో వెల్దండ కల్వకుర్తి మండల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవములలో పాల్గొన్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 13 వార్త మిర్రర్ :: హైదరాబాద్ తుర్క్ యాంజల్లో శ్రీశ్రీ కేతావత్ జయరాం గురుస్వామి హనుమాన్ దీక్షా పీఠాధిపతి ఆధ్వర్యంలో శ్రీ పంచముఖ ఆంజనేయ సమేత, శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవములలో పాల్గొన్న బాలు నాయక్ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బాలునాయక్ ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## స్వయంభు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల గ్రామంలో స్వయంభూశివాలయంలో కార్తీకవనభోజన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి నా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఎల్లకాలం ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు

# దళితబంధుతో దళితుల జీవితాల్లో నూతన వెలుగులు

### దళితులు ఆర్థికాభివృద్ధి సాధించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలి
### సామాజిక, ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి
### తరతరాలుగా సామాజిక, ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం
### దేవరకొండ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్



డిండి నవంబర్ 13 వార్త మిర్రర్ : గత ప్రభుత్వాల హయాంలో అణిచివేయబడ్డ దళితుల జీవితాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన వెలుగులు నింపుతుందని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం డిండి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం కింద మంజూరై ఎల్మినేటి లక్ష్మమ్మ,ఎల్మినేటి కళమ్మ,జంతుక రామకృష్ణ పాలె శాంతమ్మ నలుగురికి రూ.40లక్షలతో హైదరాబాద్ అల్మాస్ గుడలో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్ ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఏమైతే కోరుకున్నారో అవన్నీ ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారం చేస్తున్నారని అన్నారు.నేడు దళిత బంధు పథకంతో దళితులు ఆర్థికాభివృద్ధి సాధించి తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.టీఆర్ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని అని ఆయన అన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో తెలంగాణ దళిత బంధు పథకం అమలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. దళితుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని,దళిత బంధు పథకంలో దళితులను ఎంపిక చేసి ఒక్కో లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లో మధ్యవర్తులు, ఇతర ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా నేరుగా రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని నేరుగా జమచేస్తున్నారని పేర్కొన్నారు.75 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో దళిత వాడలు ఇంకా అలాగే ఉన్నాయని, అయితే వారి జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు కృషి చేస్తున్నారని తెలిపారు.సామాజిక, ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.తరతరాలుగా సామాజిక, ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాధవరం దేవేందర్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు, పీ ఏ సీ ఏస్ చైర్మన్ నాగార్జున్ రెడ్డి,విష్ణువర్దన్ రెడ్డి,గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు జంతుక రామకృష్ణ,దొంతినేని భగవంత్ రావు,తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి కరాటే పోటీలకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థి విద్యార్థినీలు

దేవరకొండ నవంబర్ 13 వార్త మిర్రర్ : జాతీయ స్థాయి కరాటే పోటీలకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థి విద్యార్థినీలు డిసెంబర్ రెండవ తేదీ నాడు ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు అండర్,-13 హైదరాబాదులో, ఈనెల 14వ తేదీన జరిగే కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో సెలక్షన్స్ జరగనున్నవి దీనికి దేవరకొండ నియోజకవర్గం నుంచి 8 మంది విద్యార్థినీలు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఏన్విటి ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ సభ్యులతో కలిసి విద్యార్థి విద్యార్థినీలకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు కళాకారులకు సమాజ సేవ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు ముందుంటుందని ఎల్లప్పుడూ వారికి చేతనైనంత వరకు సేవ చేస్తూనే ఉంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, తాళ్ల సురేష్, డైరెక్టర్ వాసు, డాన్స్ మాస్టర్స్ రాక్ స్టార్ రమేష్,జగన్, కరాటే మాస్టర్ శ్రీను, దేవరకొండ పోటీలో పాల్గొనడానికి వెళ్తున్న విద్యార్థులు సపవత్ కార్తికేయన్, కుక్కడాల నిచ్చిల్, కుక్కడాల అబిస్తా, ఈ.ధనుష్ కుమార్, పి వినీల్ కుమార్, యన్.వర్షిత,జి.రామరాజు, యస్. అనంతలక్ష్మి,కరాటే మాస్టర్ శ్రీనివాస్ తెలియజేశారు..




## న్యూ ఢిల్లీ లో జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు అందుకున్న మర్రిచెట్టుతండా సర్పంచ్ శ్రీను నాయక్

దేవరకొండ నవంబర్ 13 వార్త మిర్రర్ : మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ,కరోల్ బాగ్ ఢిల్లీ ఎమ్మెల్యే విశేష్ రవిజి చేతుల మీదుగా అవార్డును అందుకున్న శ్రీను నాయక్.నల్గొండ జిల్లా దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ కి ఆదివారం ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బహుజన 3వ కాన్ఫరెన్స్ నందు జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్నారు...ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సహకారంతో ఒక మారుమూల గిరిజన గ్రామపంచాయతీ అయినటువంటి మర్రిచెట్టుతండా అభివృద్ధి లో 100 శాతం






అభివృద్ధి పథంలో ముందుకు ఉన్నందున ..బహుజన సాహిత్య అకాడమీ వారు మరియు ఆ సంస్థ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ గుర్తించి అవార్డును అందించడం జరిగింది. ఈ జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు,మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ పాలక వర్గానికి అందరికి ఎల్లపుడు రుణ పడి ఉంటాను అని వారు అన్నారు. ఈకార్యక్రమంలో మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ మర్రిచెట్టుతండా గ్రామస్తులు తదితరులు ఉన్నారు...

## ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగ వున్నా ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన బిషప్ దుర్గం ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు రెవ ఇరుగు శాంసన్ రాష్ట్ర నాయకులు

సూర్యాపేట నవంబర్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి : నల్గొండ జిల్లా కేంద్రంలోని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు,ఉద్యమ కెరటం, యువనాయకులు,డా గాదరి కిషోర్ కుమార్ ను తన నివాసంలో పూల బొకేతో ఘనంగా పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్బంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్,రాష్ట్ర నాయకులు ఇరుగు శాంసన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో అడ్డగూడూరు మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన పాస్టర్ దడిద ప్రభుదాస్ గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గ డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఫాస్టర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా రూ.25 వేల రూపాయలను అందజేయడంతోపాటు ఫాస్టర్ పిల్లలను గురుకుల పాఠశాలలో చదివిస్తానని అలాగే దళితబంధు పథకం అందించి ఆకుటుంబానికి అండగా ఉంటానని ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన వారికి పూర్తి భరోసాను కల్పించిన గొప్ప మనసున్న నాయకులని, అలాగే తుంగతుర్తి మండల కేంద్రంలో మిట్టగడపుల స్వరూప రాణి గుండెపోటుతో మరణించిన విషయం తెలవగానే తుంగతుర్తి పాస్టర్స్ నియోజకవర్గ అధ్యక్షులు మిట్టగడుపుల పురుషోత్తం కుటుంబంను పరామర్శించి ఆర్థికంగా సహాయం అందించిన పేద బడుగు బలహీన వర్గాల ఆశత్యోతి ఆపద వచ్చింది అంటే నేను వున్నా అనీ ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు



దొరకడం తుంగతుర్తి నియోజకవర్గ క్రైస్తవుల మరియు ప్రజల అదృష్టం అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జెడ్. పి. కో -ఆప్షన్ పసల షౌరయ్య,లూకా, బాలెంల మధు టి. ఆర్. యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్మెంటన్ క్రీడను వెలుగులోకి తీసుకురావాలనే స్నేహ పూర్వక టోర్నమెంట్

### నీలగిరి బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షులు మహమ్మద్ అలీమ్

యాదాద్రి వార్త మిర్రర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కనుమరుగైపోతున్న బాల్ బ్యాట్మెంటన్ క్రీడను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో హుజూర్నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ఎస్పి క్యాంపులో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి స్నేహపూర్వక పోటీ టోర్నమెంటును నిర్వహించాం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాల నుండి 60 మంది బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు పాల్గొన్నారు ఈ క్రీడా పోటీల్లో మొదటి బహుమతి గట్టుప్పల్ జట్టు ద్వితీయ బహుమతిని నీలగిరి నల్గొండ జిల్లా జట్టు కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లయన్ పిన్నాని కోటేశ్వరరావు బి శ్రీనివాస్ రెడ్డి వి అతి పతి రాజు ఏ బయన్న టి శ్రీనివాసులు ఎం స్వామి పాల్గొన్నారు






## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బీఎస్పీ లో చేరిక

యాదాద్రి వార్త మిర్రర్ : బహుజన సమాజ్ పార్టీ నాయకులు అందోజు శంకరాచారి ఆధ్వర్యంలో నారాయణపూర్ మండలానికి చెందిన డాక్టర్ వెంకటేశం మర్రిగూడ మండలం నాయకులు గిరి నరసింహ వీరి ఆధ్వర్యంలో 30 మంది బహుజన సమాజ్ పార్టీ చీఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బీఎస్పీలో చేరారు



## గరుడ జాతీయ పురస్కారం

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ ఎంపీటీసీ చిట్టెంపెల్లి శ్రీనివాసరావు గరుడ జాతీయ పురస్కారం అవార్డు ఇచ్చి సన్మానం చేశారు తెలంగాణ రాష్ట్రంలో గరుడ జాతీయ పురస్కారం వారు రాజకీయరంగంలో వ్యవసాయ రంగంలో సేవా రంగాలలో విశిష్ట సేవలందించిన వారికి ప్రతి సంవత్సరము అవార్డు ఇస్తూ ఉంటారు ఈ సంవత్సరము మల్కాపురం ఎంపీటీసీ చిట్టెంపెల్లి శ్రీనివాసరావు రాజకీయరంగంలో వ్యవసాయ రంగంలో విశిష్ట సేవలందించిన గాను ఈ సంవత్సరము గరుడ జాతీయ పురస్కారము హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఆదర్శ్ కళాభవనంలో పురస్కారం అందించి సన్మానం చేశారు ఈ పురస్కారం అందించినందుకు శ్రీనివాస్ గరుడ జాతీయ పురస్కారం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ అవార్డు రావడానికి సహకరించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి కి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు



## మృతుల కుటుంబాలను పరామర్శించిన గండ్ర

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని ,కొర్కిశాల, పర్లపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన అద్దె స్వామి, మండ పోదమ్మ, మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, నాయకులు మండ రవి, నీరటి మహేందర్, వనపాకల ప్రసాద్, నీల రాజు, సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## కార్తీకమాస ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 13 : మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బిగ్ బజార్ వెనుక ఉన్న స్వకులశాలి భవనం నందు పద్మశాలి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి జక్కిడి మల్లారెడ్డి రుద్ర యాదగిరి మరియు పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు మరియు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్టలో విస్మక్ మండి ( రెస్టారెంట్ ) ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి వివేకానంద్

జగద్గిరిగుట్ట, వార్త మిర్రర్ నవంబర్ 13 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన విస్మక్ మండి ( రెస్టారెంట్ ) ఆదివారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు వర్ధంతి

పరకాల : వార్త మిర్రర్ : తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాడిన నాయకుడు, ప్రజాకవి, పద్మ విభూషన్ . కాళోజి నారాయణ రావు వర్ధంతిని పురస్కరించుకొని శాసన సభ్యులు . చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బిఎస్ఆర్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో కాళోజి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పలువురు నాయకులు పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. తన జీవితకాలమంత ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి చివరకు స్వరాష్ట్రం చూడకుండా మరణించారని, కాళోజి గారి పిలుపుతో విద్యార్థి, యువకులు ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసారని, తెలంగాణ భాష, యాసలతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి, పుట్టుక నీది బతుకంతా దేశానిదని నినదించి తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, సమన్వయ కమిటి సభ్యులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మునిసిపల్ చైర్ పర్సన్ సోదా అనితా రామకృష్ణ, వైస్ ఛైర్మెన్ రేగురి విజయపాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బండి సారంగ పాణి, పిఎసిఎస్ పరకాల వైస్ ఛైర్మెన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,



కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, మార్క ఉమాదేవి రఘుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల భాద్యులు, నాయకులు బొచ్చు జెపి బాబురావు, బొచ్చు వెంకటేష్, బొచ్చు సాగర్, మంద విజేందర్, చెరిపెల్లి రాజేందర్, చెరిపెల్లి రామకృష్ణ, మరుపట్ల మహేష్, ఏకు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి

### రంగారెడ్డి నగర్ డివిజన్ లో రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన 22 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



రంగారెడ్డి నగర్, వార్త మిర్రర్ నవంబర్ 13 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ లో కాలనీ వాసుల సౌజన్యం సుమారు రూ.4 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన 22 సీసీ కెమెరాలను ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో అనేక లాభాలున్నాయన్నారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక శక్తుల అరాచకాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీ సంక్షేమ సంఘాలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. కాలనీల అభివృద్ధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డిఐ రామకృష్ణ, ఎస్సై మన్మధ్, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్, జనరల్ సెక్రెటరీ గణేష్, అడ్వైజర్ భాస్కర్, ఆనంద్, పద్మనాభ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తంగ లక్ష్మారెడ్డి, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, మాజీ అధ్యక్షుడు గౌసుద్దీన్, జల్దా రాఘవులు, దేగ కృష్ణమూర్తి, సుధాకర్, కార్తిక్ గౌడ్, సతీష్ గట్టోజి, ఏర్వ సాయి కిరణ్, క్రాంతి గౌడ్, వేణు మరియు కాలనీ పెద్దలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మర్రిగూడ మండల టిఆర్ఎస్ నాయకులు

రంగారెడ్డి వార్త మిర్రర్ : మర్రిగూడ మండలం కొట్టాల గ్రామ టిఆర్ఎస్ నాయకులు జనగాం రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామ సమస్యలు వివరించి మంత్రిని సన్మానించారు మునుగోడు ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ గెలిపించడం కోసం మర్రిగూడ మండల ఇన్చార్జిగా వ్యవహరించిన ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు. ఈ కార్యక్రమంలో కొట్టాల గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం రాజు గౌడ్ తో పాటు గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గంట ఆంజనేయులు ఐదో వార్డ్ మెంబర్ గంట శ్రీనివాస్ మూడో వార్డు మెంబర్ కంబలపల్లి శంకర్ మరియు సీనియర్ నాయకులు గంట వెంకటయ్య బుర్ర వెంకటయ్య అచ్చిని ముత్యాలు నేర్లకంటే శ్రీనివాస్ సూరిశెట్టి లింగేష్ కొలుగూరి సాయి గంట రాజు గంట శంకరయ్య జనగాం మారయ్య సూరిశెట్టి భగవంతు దేనగోని వెంకటయ్య జనగాం యాదయ్య బుర్ర గోపాల్ అచ్చిని వెంకటయ్య మండలి యాదయ్య పాల్గొన్నారు





## స్నేహితుడు శ్రీరాములు కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

### శ్రీ చైతన్య ఫౌండేషన్ నలంద విద్యాలయం టెన్త్ బ్యాచ్ 2001-02

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి టెన్త్ క్లాస్ స్నేహితుడు శ్రీరాములు మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి అండగా నిలిచిన నలంద విద్యాలయం టెన్త్ క్లాస్ బ్యాచ్ 2001-02 స్నేహితుడి శ్రీరాములు కుటుంబానికి 50,000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన మిత్రులు ఈ కార్యక్రమంలో శ్రీరాములు కుటుంబానికి సహాయపడ్డ నలంద విద్యాలయం టెన్త్ క్లాస్ బ్యాచ్ 2001-02 వాళ్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన శ్రీరాములు కుటుంబ సభ్యులు

# అశ్విన్ డయాగ్నొస్టిక్ సర్వీసెస్ ,పద్మావతి ఎండొక్రైన్ సెంటర్ సంయుక్త అధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన : నిర్వాహకులు గిరి గౌడ్ గడ్డమిది

**మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి**

**ప్రముఖ వైద్యులు ఎండో క్రైనలోజిస్ట్ (డయబెటాలజి,థైరాయిడ్ స్పెషలిస్ట్)డాక్టర్ జి.అరవింద్**

**ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నేటి మన దేశమ్ ప్రతినిధి తో డాక్టర్ జి.అరవింద్**

**సుగర్ వ్యాధిగ్రస్తులు సమయపాలనలో ఆహారాన్ని తీసుకోవాలి..... న్యుట్రిషనిస్ట్ డాక్టర్ సౌమ్య**




వార్త మిర్రర్, మల్కాజ్గిరి : మెరుగైన జీవన శైలి ,ఆహారపు అలవాట్లతో మధుమేహ న్ని నియంత్రించవచ్చుని ఎండోక్రైనాలజిస్ట్ (డయబెటాలజి,థైరాయిడ్ స్పెషలిస్ట్) డాక్టర్ అరవింద్ పేర్కొన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని అశ్విన్ డయగ్నో స్టి క్,పద్మావతి ఏండో క్రైనలోజి సెంటర్ సంయుక్తాధ్వర్యంలో నేరే డ్మెట్ ఓల్డ్ పోలీస్ స్టేషన్ చౌరస్తాలో ఉచితంగా మధుమేహం వ్యాధి,రక్త పోటు పై పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా విచ్చేసి న డాక్టర్ జి.అరవింద్ మాట్లాడుతూ సుగర్ వ్యాధి గురించి సంక్షిప్తముగా వివరిస్తూ మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరుగుదలకు దారితీసే ఒక వైద్య పరిస్థితి ఒక వ్యక్తి యొక్క ప్యాంక్రియాస్ తగినంత మొత్తంలో ఇన్సులిన్ను ఉత్పత్తి చేయలేకపోయినప్పుడు లేదా ఉత్పత్తి చేయబడిన ఇన్సులిన్ సరిగ్గా పని చేయనప్పుడు సుగర్ వ్యాధి కి గురవుతారు. ఈ సంవత్సరం 2022, ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ మధు మేహన్ని అరికట్టకపోవడం వల్ల అంధత్వానికి, మూత్రపిండాల వైఫల్యానికి ,గుండెపోటు, స్ట్రోక్ తదితర వాటికి గురవుతారని తెలిపారు.మధుమేహ వ్యాధి తో 2000 మరియు 2019 మధ్య, మధుమేహం మరణాల రేటు 3% పెరిగిందన్నారు. మధుమేహం యొక్క లక్షణాలు: ఆకలి ,దాహం పెరుగుట,బరువు తగ్గడం, అదనపు మూత్రవిసర్జన, మానని గాయాలు. మధుమేహం రెండవ రకం నియంత్రణ:మధుమేహాన్ని ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా నివారించవచ్చు ,సాధారణ వ్యాయామం , ధూమపానం మానేయడం ద్వారా, డయాబెటిస్ మందులు వైద్యులు సూచించిన సమయములో వాడుకోవాలి. ఎప్పటికప్పుడు మధుమేహ వ్యాధి ,ఇతర రక్త పరీక్షలు నిర్ధారణ ద్వారా సుగర్ వ్యాధి అదుపులోకి తీసుకు రావొచ్చని తెలిపారు. గర్భధారణ సమయంలో కొంతమంది స్త్రీలలో గర్భధారణ మధుమేహం అభివృద్ధి చెందుతుందని ఇది చాలా తరచుగా, ఈ రకమైన మధుమేహం శిశువు జన్మించిన తర్వాత వచ్చే అవకాశాలు వున్నాయి.గర్భధారణ మధుమేహం ఉన్నవారిలో జీవితంలో టైప్ 2 డయాబెటిస్ను అభివృద్ధి చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందనీ తెలిపారు. డయాబెటిస్ నిర్వహణలో డయాబెటాలజిస్ట్ చికిత్స మరియు పర్యవేక్షణ మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, చురుకైన జీవనశైలిని నడిపించడం మరియు రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా జీవన నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారిన్చాలని పేర్కోన్నారు. కాబట్టి, ఆరోగ్యకరమైన, కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు మరియు ఫైబర్ పుష్కలంగా ఉన్న ఆహారాలను తినడానికి ఎంచుకోవాలని ఆయన సూచించారు.

కింది సులభమైన చిట్కాల ద్వారా డయాబెటిస్ను నివారించండి: 1.ఒత్తిడి లేకుండా మంచిగా నిద్రపోవాలి. 2. మద్యం మానుకోవాలి. 3.ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలి. 4. ఏతు తగ్గ శరీర బరువును నిర్వహించుకోవాలి. 5. అలసట వచ్చే వరకు శరీర వ్యాయాయం చేయాలి. 6.పొగాకు మానేయాలి.





ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎంచుకోవాలి,ఫైబర్ చక్కెరల శోషణను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. రసాల కంటే పండ్లను ఇష్టపడం మంచిది. తృణధాన్యాలు తినడానికి ఇష్టపడాలి. గింజలు మరియు బాదం వంటి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు తినాలి. టైప్ 2 డయాబెటిస్ ఉన్న వ్యక్తులు చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి.మధుమేహాన్ని నివారించడానికి ప్రతి 6 నెలలకు ఇతర అవయవాల పరీక్షలు నిర్వహించుకోవాలి. నోటి పరిశుభ్రత, సరైన పాద సంరక్షణ – కోతలు మరియు గాయాలను నివారించండి నిద్ర నమూనాపై దృష్టి పెట్టలి. ఒత్తిడిని తగ్గిస్తాయి మీ ఆరోగ్యం మరియు లక్షణాల గురించిడాక్టర్ ను సంప్రదించాలి.ఇది అందరికీ ఒకేలా ఉండదు. "ఒక పరిమాణం అందరికీ సరిపోదు". మంచి రేపటి కోసం ఇతరులకు అవగాహన కల్పించండి.అని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.అరవింద్, న్యూట్రిషనిస్ట్ డాక్టర్ సౌమ్య పేర్కొన్నారు.ఉచిత వైద్య శిబిరానికి 200 మంది వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ లాబ్ టెక్నీషియన్ గడ్డమిది శివ, ఫార్మసీ స్ట్ అరుణ్,సిబ్బంది మౌనిక,హేమ,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038